VASANTH KUMAR
Director
Victoria Consultants
Overseas Educational Services
(Australia, Canada, U.K. U.S.A., New Zealand)
QUALITY SERVICE SINCE 1997
AAERI MEMBER QEAC No. E334
: 1-10-3, Ashok Nagar, Hyderabad-20. INDIA
: 91(40) 27628104, 27674007
: victoria.ashoknagar@gmail.com
: www.victoriaoverseas.com

# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

MAHESH KUMAR KOVURY CELL 9885824338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MENS'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

సంపుటి: 3 సంచిక: 313, పేజీలు - 08
సోమవారం, ఫిబ్రవరి 26, 2024 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

### ఆరు ఎంపీ స్థానాలకు
## బీజేపీ అభ్యర్థులు ఖరారు
### - తొలి జాబితాలో కీలక నేతలకు నిరాశ



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** లోక్ సభ ఎన్నికల కోసం బీజేపీ తెలంగాణ సిద్ధమవుతోంది. ఆరుగురు అభ్యర్థులతో తొలిజాబితా విడుదల చేసింది. ప్రస్తుతం ఉన్న నలుగురు సిట్టింగ్ ఎంపీల్లో ముగ్గురికి ఈసారి కూడా టికెట్లు ఖరారయ్యాయి. కాగా మరో సిట్టింగ్ ఎంపీ సోయం బాపూరావు పేరును మాత్రం బీజేపీ అధిష్ఠానం తొలి జాబితాలో ప్రకటించకపోవటం గమనార్హం. తెలంగాణలో మొత్తం 17 లోక్‌సభ స్థానాలుండగా మొదటి జాబితాలో 6 స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసిన బీజేపీ అధిష్ఠానం మరో 11 స్థానాల్లో కూడా పలువురి అభ్యర్థుల పేర్లను పరిశీలిస్తోంది. ఇందుకోసం ఒక్కో సీటుకు రెండేసి పేర్లతో మరో జాబితాను జాబితాను సిద్ధం చేసినట్టు తెలుస్తోంది. అయితే ప్రస్తుతం ప్రకటించిన ఆరుగురు అభ్యర్థుల్లో ప్రస్తుతం ఎంపీలుగా ఉన్న కిషన్ రెడ్డి, బండి సంజయ్, ధర్మపురి అరవింద్‌కు మరోసారి అవకాశం ఇచ్చింది. కాగా సికింద్రాబాద్ నుంచి కిషన్ రెడ్డి , కరీంనగర్ నుంచి బండి సంజయ్, నిజామాబాద్ నుంచి ధర్మపురి అరవింద్ మరోసారి ఎంపీలుగా బరిలోకి దిగనున్నారు. వీళ్లతో పాటు చేవెళ్ల నుంచి కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఖమ్మం నుంచి డాక్టర్ వెంకటేశ్వరరావు, భువనగిరి నుంచి బూర నర్సయ్య గౌడ్‌కు బీజేపీ అధిష్ఠానం టికెట్లు

6లో

# ముంచుకొస్తున్న లోక్‌సభ ఎన్నికలు
## నిర్లిప్తంగా బీఆర్ఎస్
### - ఆశలు వదిలేసుకుంటున్నారా.?




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** పార్లమెంటు ఎన్నికల షెడ్యూల్ మార్చి పదో తేదీలోపు రానుంది. తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల పోలింగ్ మొదటి విడతలోనే జరుగుతుంది. అయినా భారత రాష్ట్ర సమితి లో నిర్లిప్తత కనిపిస్తోంది. అభ్యర్థుల ఎంపిక ఎన్నికల వ్యూహంపై అసలు ఎలాంటి కసరత్తు చేయడం లేదు. కీలకమైన సమయంలో కేసీఆర్ ఫామ్ హౌస్‌కు పరిమితం కాగా కేటీఆర్ విదేశీ పర్యటనకు వెళ్లారు. నల్లగొండలో నిర్వహించిన కృష్ణా జలాల హక్కుల సాధన, కేఆర్‌ఎంబీకి ప్రాజెక్టుల అప్పగింతపై జరిగిన బహిరంగ సభ తర్వాత వరుస కార్యక్రమాలు పెడతారని అనుకున్నారు. కానీ మళ్లీ ఎలాంటి ప్రణాళికలు సిద్ధం చేయలేదు. హైదరాబాద్‌లో భారీ బహిరంగసభ అని కేటీఆర్, హరీష్ పాదయాత్ర అని పార్టీ వర్గాల నుంచి లీకులు వస్తున్నాయి కానీ ఎన్నికల షెడ్యూల్ వస్తే ఇలాంటి వాటికి అవకాశం ఉండదు.

### లోక్‌సభ ఎన్నికలపై పెద్దగా దృష్టి పెట్టని కేసీఆర్

కేసీఆర్ ఇప్పటి వరకూ వ్యక్తిగతంగా పార్లమెంట్ ఎన్నికల కోసం కసరత్తు చేశారేమో కానీ ప్రత్యేకంగా పార్టీ నేతలతో ఎలాంటి సమీక్షలు చేయలేదు. మూడు నాలుగు పార్లమెంటు సెగ్మెంట్లపై సమీక్షా సమావేశాలు, పార్లమెంటు సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై బీఆరెస్ ఎంపీలకు మార్గనిర్దేశం చేయడం మినహా అంత సీరియస్‌గా లేరనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. కాంగ్రెస్ నాయకత్వం రాష్ట్రంలో 17 పార్లమెంటు నియోజకవర్గాలకు ఆశావహులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానించి, వాటిని పరిశీలించి ఢిల్లీలోని కేంద్ర ఎన్నికల కమిటీకి పంపించింది. ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు ఏ రేవంత్ రెడ్డి మహబూబ్ నగర్ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డిని ప్రజలకు పరిచయం చేశారు. పార్లమెంటు స్థానాలవారీగా కాంగ్రెస్ నాయకత్వం మంత్రులకు ఇప్పటికే బాధ్యతలు అప్పగించింది. మొత్తం 17 స్థానాలకుగాను కనీసం 14 స్థానాలను దక్కించుకోవాలని పార్టీ నాయకత్వం %వ్యూ%వ్యూహరచన చేస్తున్నదని సమాచారం. ఇప్పటికే అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా మంత్రులు సమీక్షలు నిర్వహించి, కార్యకర్తలను సన్నద్ధం చేస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో అనుకున్న విజయం కాకపోయినా ఎనిమిది అసెంబ్లీ సీట్లను గెల్చుకున్న బీజేపీ లోక్‌సభ ఎన్నికల్లో కూడా సత్తా చాటాలని భావిస్తున్నది. ఆ మేరకు రాష్ట్ర నాయకత్వం క్షేత్రస్థాయిలో ప్రచారం ముమ్మరం చేసింది. విజయ సంకల్ప యాత్రకు శ్రీకారం చుట్టారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జీ కిషన్ రెడ్డి, ఎంపీ బండి సంజయ్, మాజీ మంత్రి ఈటల రాజేందర్ విజయ సంకల్ప యాత్రల ద్వారా ఓటు బ్యాంకు పెంచుకునే ప్రయత్నం చేస్తున్నారు. బీఆర్ఎస్ తో పాటు కాంగ్రెస్ పార్టీపై విమర్శల దాడి ఎక్కుపెడుతున్నారు.

### బీజేపీతో పొత్తు ఉంటుందని ధీమాతో ఉన్నారా.?

బీజేపీతో పొత్తు కోసం బీఆరెస్ తన శక్తియుక్తులను ప్రయోగిస్తున్నదన్న ప్రచారం జరుగుతోంది. కానీ బీజేపీ వైపు నుంచి సానుకూల సంకేతాలు రావడం లేదు. ఈ పొత్తుల అంశం ప్రచారంలోకి రాగానే ఎంపీ బండి సంజయ్ ఆగ్రహంతో ఊగిపోయారు. రెండు రోజుల క్రితం జరిగిన విజయ సంకల్పయాత్రలో సంజయ్ మాట్లాడుతూ, బీఆరెస్‌తో పొత్తు ఉండదని,

6లో

### మన్ కీ బాత్ కార్యక్రమానికి
## మూడు నెలల బ్రేక్
### - ప్రధాని మోదీ ప్రకటన



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** మన్ కీ బాత్ కార్యక్రమానికి మూడు నెలల పాటు విరామం ఇస్తున్నట్టు ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. ఆదివారం (ఫిబ్రవరి 25) ఎపిసోడ్‌లో ఈ విషయం వెల్లడించారు. లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని వచ్చే మూడు నెలల పాటు మన్ కీ బాత్‌ని కొనసాగించలేనని స్పష్టం చేశారు. మార్చి నెలలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లోకి వచ్చే అవకాశముందని, ఈ కారణంగానే మన్ కీ బాత్ కార్యక్రమానికి బ్రేక్ ఇవ్వక తప్పదని వివరించారు. గత లోక్‌సభ ఎన్నికల సమయంలోనూ మన్ కీ బాత్ కార్యక్రమానికి ఇదే విధంగా విరామం ఇవ్వాల్సి వచ్చింది. ఆ విషయాన్నే గుర్తు చేశారు ప్రధాని మోదీ. ఈ లోక్‌సభ ఎన్నికల్లో తొలిసారి ఓటు హక్కు వినియోగించుకోనున్న యువతను ఉద్దేశించి మాట్లాడారు ప్రధాని మోదీ. రికార్డు స్థాయిలో పోలింగ్ జరిగేలా అందరూ ఓటు వేయాలని కోరారు.మన్ కీ బాత్ కార్యక్రమాన్ని ప్రజల కోసమే పెట్టాం. ప్రజాస్వామ్య స్ఫూర్తితోనే దీన్ని కొనసాగిస్తున్నాను. కానీ లోక్‌సభ ఎన్నికల కారణంగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ వచ్చే నెలలో అమల్లోకి వచ్చే అవకాశముంది. అందుకే వచ్చే మూడు నెలల పాటు మన్ కీ బాత్ కార్యక్రమాన్ని కొనసాగించడం కుదరదు. ఈ విరామం తరవాత 111వ మన్ కీ బాత్ ఎపిసోడ్‌లో మీ అందరితో నేను మాట్లాడతాను.

6లో

### పవన్ కల్యాణ్‌పై
## మూకుమ్మడి దాడి
### - జనసేనకు తక్కువ సీట్లు ఇస్తే వైఎస్ఆర్‌సీపీకి ఇబ్బంది ఎందుకు.?




అమరావతి (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కీలక పరిణామం పూర్తయింది. టీడీపీ, జనసేన మధ్య సీట్ల సర్దుబాటు పూర్తయింది. ఏ సీట్లలో పోటీ చేయాలో కూడా ఓ నిర్ణయానికి వచ్చారు. బీజేపీ పొత్తులోకి వస్తే ఏ సీట్లు కేటాయించాలన్నదానిపైనా ఓ నిర్ణయానికి వచ్చారు జనసేన పార్టీకి 24 అసెంబ్లీ , మూడు పార్లమెంట్ సీట్లను కేటాయించారు. పట్టుదలకు పోయి ఎక్కువ సీట్లలో పోటీ చేయడం కన్నా ఖచ్చితంగా గెలిచే సీట్లలోనే పోటీ చేయాలని నిర్ణయం తీసుకున్నామని పవన్ కల్యాణ్ తెలిపారు. అయితే పవన్ 24 సీట్లే తీసుకున్నారంటూ వైసీపీ వైపు నుంచి విమర్శలు ప్రారంభమయ్యాయి. టీడీపీకి పార్టీని అమ్మేశారని ఒకరు విలీనం చేసి ఉపాధ్యక్ష పదవి తీసుకోవచ్చు కదా అని ఇంకొకరు విమర్శించడం ప్రారంభించారు. అయితే జనసేన ఎన్ని సీట్లలో పోటీ చేస్తే వైసీపీకి ఎందుకనే ప్రశ్న సహజంగానే ఎవరికైనా వస్తుంది. అంతగా బాధపడాలనుకుంటే జనసేన నేతలు బాధపడతారు. కానీ వైసీపీకి ఎందుకు ఆందోళన ?

### జనసేన బలాన్ని హైప్ చేసి చూపించే ప్రయత్నం చేస్తున్న వైసీపీ

జనసేన గత ఎన్నికల్లో ఆరు శాతం లోపు సీట్లు తెచ్చుకుంది. ఒక్క ఎమ్మెల్యే సీటును అతి తక్కువ మెజార్టీతో గెలుచుకున్నారు. స్వయంగా పవన్ కల్యాణ్ రెండు చోట్ల ఓడిపోయారు. అదే సమయంలో పదేళ్లు అయినా పార్టీ నిర్మాణం పూర్తి స్థాయిలో జరగలేదు. ఎలక్షనీరింగ్ చేయగల వ్యవస్థలు ఏర్పాటు కాలేదు. ఇలా అన్నీ ఆలోచించుకుని పవన్ కల్యాణ్ ఓట్లు చీలకూడదని నిర్ణయం తీసుకున్నారు. అయితే

6లో

## మీరే ఫైనల్ కాదు
### - జగన్ బలంపై అభ్యర్థులకు చంద్రబాబు హెచ్చరిక




**అమరావతి (ప్రశ్న న్యూస్)** టీడీపీ అభ్యర్థులకు పార్టీ అధినేత చంద్రబాబు అప్రమత్తం చేసారు. జగన్ బలం ఏంటో వివరించారు. జనసేనతో సమన్వయం గురించి సూచించారు. చివరి వరకు సర్వేలు సాగుతాయని..గెలుస్తారని భావిస్తేనే సీట్లు ఉంటాయని హెచ్చరించారు. సీనియర్లు అయినా గెలుస్తారని నమ్మకం ఉంటేనే పోటీలో ఉంటారని స్పష్టం చేసారు. మరో వైపు సీట్లు దక్కని పార్టీ ముఖ్య నేతలను చంద్రబాబు బుజ్జగిస్తున్నారు. ప్రచారం కార్యాచరణను నిర్దేశించారు.

### అభ్యర్థులకు దిశా నిర్దేశం

ఎన్నికల్లో పోటీ చేసే 94 మంది అభ్యర్థులను టీడీపీ అధినేత చంద్రబాబు ప్రకటించారు. వారితో టెలి కాన్ఫిరెన్స్ నిర్వహించిన ఆయన పలు కీలక సూచనలు చేసారు. వచ్చే 40 రోజులు అత్యంత కీలమని అప్రమత్తం

6లో

## తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా శ్రీనివాస్ రెడ్డి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణలో ఏర్పడిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం.. దశలవారీగా వివిధ కార్పొరేషన్లు, అకాడమీలకు చైర్మన్లను నియమిస్తోంది. ఇటీవలే రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడిగా మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత డాక్టర్ జీ చిన్నారెడ్డిని నియమించింది. శనివారమే ఉత్తర్వులు జారీచేసింది. తాజాగా మరో కీలక నియామకాన్ని చేపట్టింది. తెలంగాణ మీడియా అకాడమీకి కొత్త చైర్మన్‌ను ప్రకటించింది. తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ గా సీనియర్ జర్నలిస్ట్, జర్నలిస్ట్ యూనియన్ లీడర్ కె. శ్రీనివాస్ రెడ్డి నియమితులయ్యారు. ఆయన రెండేళ్ల పాటు ఈ పదవిలో కొనసాగనున్నారు. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక గత ప్రభుత్వం నియమించిన నామినేటెడ్

6లో

## విచారణకు హాజరుకాలేను
### - సీబీఐకి ఎమ్మెల్సీ కవిత లేఖ



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు సీబీఐ నోటీసులు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఫిబ్రవరి 26న విచారణకు హాజరుకావాలని నోటీసుల్లో పేర్కొనగా ఎమ్మెల్సీ కవిత స్పందించారు. తాను విచారణకు హాజరుకాలేనంటూ సీబీఐకి కవిత లేఖ రాశారు. ఒకవేళ తన నుంచి సీబీఐకి ఏవైనా ప్రశ్నలకు సమాధానం, సమాచారం కావాలనుకుంటే వర్చువల్ పద్ధతిలో హాజరవ్వడానికి అందుబాటులో ఉంటానని తెలిపారు. ముందే నిర్ణయించిన కార్యక్రమాలు ఉన్న రీత్య ఈ నెల 26న విచారణకు హాజరుకావడం సాధ్యం కాదని వివరించారు. సీఆర్పీసీ సెక్షన్ 41ఏ కింద జారీ చేసిన నోటీసులను రద్దు చేయండి

6లో

### కాంగ్రెస్‌లో చేరిన
## జీహెచ్‌ఎంసీ డిప్యూటీ మేయర్
### - బీఆర్ఎస్‌పై కీలక వ్యాఖ్యలు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) జీహెచ్‌ఎంసీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత దంపతులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మోతే శ్రీలత రెడ్డితో పాటు, కార్మిక సంఘం నాయకులు శోభన్ రెడ్డి దంపతులు గాంధీ భవన్ లో ఏఐసీసీ ఇంచార్జి దీపా దాస్ మున్షి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, హైదరాబాద్ పార్లమెంట్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో వీరు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ కాంగ్రెస్

6లో

## నగరంలో గంజాయి చాక్లెట్ల కలకలం
### - స్కూలు పిల్లలే లక్ష్యంగా విక్రయాలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** డ్రగ్స్, గంజాయిపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నా హైదరాబాద్ నగరంలో ఎక్కడో ఓ చోట అవి బయటపడుతూనే ఉన్నాయి. చిన్న పిల్లలకు సైతం గంజాయిని విక్రయిస్తున్నారు. పోలీసులు ఎన్ని తనిఖీలు చేపడుతున్నా గంజాయి దందాకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. తాజాగా నగరంలోని బాలానగర్‌లో భారీగా గంజాయి చాక్లెట్లు లభ్యమయ్యాయి. ఒడిశాకు చెందిన అనంత కుమార్ అనే వ్యక్తి బాలనగర్

6లో

## మార్చి నుంచి కరెంట్ బిల్లులు కట్టకండి
### - డిప్యూటీ సీఎం
### భట్టి విక్రమార్క



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మార్చి నెల నుంచి 200 యూనిట్ల లోపు విద్యుత్ వాడుకునే వినియోగదారులెవ్వరూ కరెంట్ బిల్లులు కట్టాల్సిన అవసరం లేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక ప్రకటన చేశారు. త్వరలోనే కొత్త విద్యుత్ పాలసీలను కూడా తీసుకురానున్నట్టు ప్రకటించారు. కొత్తగూడెంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరంగ సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా

6లో

### నాకు నోబెల్
## ఇవ్వాలి
### - ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కీలక వ్యాఖ్యలు

6లో



# కల్వచర్లలో బాలుడు పై కుక్కల దాడి

## తీవ్ర గాయాలతో ఆస్పత్రికి బాబును తరలింపు





మంథని( ప్రశ్న న్యూస్ ) రామగిరి మండలంలోని కాల్వ చర్ల గ్రామ పంచాయతీ పరిధిలోని కృష్ణానగర్ లో మూడు సంవత్సరములు ఉన్న యేసు అను బాలుడు పాతబస్తీకి చెందిన కాటమోక్షిత్ గౌడ్ కొలిపక సాన్విక పై కుక్కల శర్య విహారం తీవ్ర గాయాలతో బాధపడుతున్న బాలుని గోదావరిఖని ఆసుపత్రి తరలింపు. అక్కడినుండి ఎమర్జెన్సీ గా గోదావరిఖని నుండి కరీంనగర్ కు హాస్పిటల్కుతరలించారు. బాలునికై మిగతా వివరాలు తెలియాల్సి ఉంది

# ఘనంగా బిఆర్ఎస్ యువ నేత దారుపల్లి అనిల్ జన్మదిన వేడుకలు



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) హైదర్ నగర్ డివిజన్ బిఆర్ఎస్ యువ నేత దారుపల్లి అనీల్ జన్మదిన వేడుకలను ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కార్యాలయంలో డివిజన్ ఉపాధ్యక్షుడు పోతుల రాజేందర్ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటుచేసిన బర్త్డేవేడుకల్లో కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరై యువనేత అనిల్ ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి అందరికి పంచిపెట్టారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీకి యువ నాయకులే పట్టుకొమ్మలని, వారని పార్టీ కంటికి రెప్పలా కాపాడుకుంటుందన్నారు. అనిల్ భవిష్యత్తులో మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య సేవలు అందించడం గొప్ప విషయం

**- ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే గాంధీ**

**- హోలిస్టిక్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం**



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని కమలప్రసన్న నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ లో హోలిస్టిక్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా మెడికల్ క్యాంప్ ను కార్పొరేటర్ మాధవరం రోజాదేవితో కలిసి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ హోలిస్టిక్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా మెడికల్ క్యాంప్ లో కాలనీ వాసులకు, పరిసర ప్రాంత పేద ప్రజలకు ఉచిత పరీక్షలు నిర్వహించి, వైద్య సేవలు అందించడం గొప్ప విషయం అన్నారు. ఉచితంగా రక్త పరీక్షలు, జనరల్, దంత వైద్యం, బీపీ, షుగర్, గైనకలజీ,ఆర్థో, ఈసీజీ, ఈఎన్టి, వంటి సేవలు ఒకే చోట ఏర్పాటు చేసి సేవలందిస్తున్నారన్నారు. పేద ప్రజలు ఉచిత వైద్య సేవలు వినియోగించుకోవాలన్నారు. ఆరోగ్యం వ్యాపారంగా మారిన ఈ రోజుల్లో సామాజిక దృక్పథంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగరావు, వివేకానంద నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంజీవ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర్ రావు,నాయి నేని చంద్రకాంత్ రావు, కమల ప్రసన్న నగర్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్, వైస్ ప్రెసిడెంట్ తిరుపతి,ట్రెజరర్ శంకర్, జనరల్ సెక్రటరీ బండప్ప,ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకటేష్, డాక్టర్ శ్వేతా, చంద్రశేఖర్, వైద్య సిబ్బంది,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# అనంత హోమియోపతి క్లినిక్ సెంటర్ ను ప్రారంభించిన గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) అనంత హోమియోపతి క్లినిక్ సెంటర్ ను ముఖ్యంగా పాల్గొని ప్రారంభించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా శాస్త్రీయమైన వైద్య విధానం హోమియోపతి అని, పేదవాళ్లు, కార్మికులు తక్కువ ఖర్చుతో విలువైన వైద్యాన్ని పొందవచ్చన్నారు. అందరూ ఈ సేవలు ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అనంతయ్య, శేఖర్, శంకర్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ ఎస్సీ ఎస్సీ మాజీ సెక్రటరీ జనరల్ జార్జ్ కృష్ణ కు డాక్టరేట్ పట్టా




శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) కృష్ణ యెదుల, హైదరాబాద్ లోని సుప్రసిద్ధ ఐటి ప్రొఫెషనల్ సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ ఎస్సీ ఎస్సీ మాజీ సెక్రటరీ జనరల్ జార్జ్ వాషింగ్టన్ యూనివర్శిటీ ఆఫ్ పీస్ ఫ్లోరిడా, యు ఎస్ ఏ ద్వారా హ్యూమానిటీలో డాక్టరేట్‌తో సత్కరించారు. కృష్ణ ఏదుల ప్రస్తుతం అసోచామ్‌లో తెలంగాణ, ఏపీకి సి ఎస్ ఆర్ సస్టైనబిలిటీ చాప్టర్‌కు కో-ఛైర్‌గా ఉన్నారు. వరల్డ్ పీస్ కాన్ఫరెన్స్ 2024ని ఇంటర్నేషనల్ కమిషన్ ఫర్ కల్చరల్ డిప్లొమాటిక్ రిలేషన్స్, జార్జ్ వాషింగ్టన్ యూనివర్శిటీ ఆఫ్ పీస్ రాయల్ అకాడమీ సంయుక్త సహకారంతో నిర్వహించింది. బెంగుళూరులో జరిగిన ప్రపంచ శాంతి సదస్సులో, ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో కోవిడ్ మహమ్మారి సమయంలో సమాజానికి కృష్ణ యెదుల చేసిన విశిష్ట సేవలకు గుర్తింపుగా మానవత్వం, సామాజిక సేవ మానవత్వాన్ని పెంపొందించడంలో కృష్ణ యెదుల అచంచలమైన నిబద్ధతకు గుర్తింపుగా మానవత్వంలో డాక్టరేట్‌ను అందజేశారు. అధ్యాపకులు, ఉన్నతాధికారులు సహచరులు హాజరైన ఈ సమ్మేళన వేడుక, భద్రతా చర్యలు, ఆహారం, మందులు, రక్తం ప్లాస్మా వ్యాక్సినేషన్ డ్రైవ్‌ల సరఫరా ఇతర అనేక ఇతర కార్యక్రమాలను కమ్యూనిటీలు ఎన్ జివోలతో సమర్ధవంతంగా నిర్వహించడం ద్వారా కృష్ణ యెదుల యొక్క అవిశ్రాంత ప్రయత్నాలను జరుపుకుంది. తెలంగాణ రాష్ట్రం, భారతదేశం ముఖ్యంగా ఎస్సీ ఎస్సీలో సెక్రటరీ జనరల్‌గా పనిచేసిన సమయంలో స్వచ్ఛందంగా సంక్షోభ నిర్వహణలో ఉత్ప్రేరకం పాత్రను పోషించడం ద్వారా ప్రజా సేవ పట్ల అసాధారణమైన అంకితభావాన్ని ప్రదర్శించాడు. కోవిడ్ మహమ్మారి సమయంలో ఐటి ఫార్మా, తయారీ, హెల్త్‌కేర్, హాస్పిటాలిటీ రియాల్టీ రంగాలకు వ్యాపార కొనసాగింపును అందించడంలో ఆయన చేసిన కృషిని పరిశ్రమ ప్రభుత్వం ఎంతో ప్రశంసించింది. తెలంగాణకు చెందిన కృష్ణ ఏదుల తన అంగీకార ప్రసంగంలో, సామరస్యం పరస్పర గౌరవంతో గుర్తించబడిన ప్రపంచాన్ని సృష్టించడంలో సమిష్టి కృషి యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పి, గుర్తింపుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలను గ్రహాన్ని రక్షించడానికి మెరుగైన రేపటి కోసం సవాళ్లను పరిష్కరించడానికి నిరంతర సహకారం అవసరాన్ని ఆయన పునరుద్ఘాటించారు.

# మహారాష్ట్రలో వాడబలిజ మహాసభ



నూగురు వెంకటాపురం (ప్రశ్న న్యూస్) మహారాష్ట్రలోని గడిచిరోలి జిల్లా ఐరి మహానగరంలో వాడ బలిజ రాష్ట్ర మహాసభలు నిర్వహించారు. సుమారు 2000 మందికి పైగా భారీ ఎత్తున ఐరినగరంలో ఐదు కిలోమీటర్ల మేర భారీ ర్యాలీ పెద్ద ఎత్తున నిర్వహించి సభా ప్రాంగణానికి చేరుకొని సభ నిర్వహించారు ఈ సభకు తెలంగాణ రాష్ట్ర సేవా సంఘం రాష్ట్ర నాయకులు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. భారతదేశంలోని తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ తో పాటు మహారాష్ట్ర గుజరాత్ ఒడిస్సా ఛత్తీస్గడ్ మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో అత్యధిక జనాభా కలిగి ఉన్నప్పటికీ ఒక్కొక్క రాష్ట్రంలో ఒక్కొక్క రకంగా వాడ బలిజ కులస్తులు సర్టిఫికెట్లు తీసుకుంటున్నారు. గుజరాత్



లో ఎస్సీలుగా మహారాష్ట్రలో ఓబీసీలుగా తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ లో వాడబలిజ బీసీఏ గా చతిస్గడ్ మధ్యప్రదేశ్లో ఎస్టీలుగా సర్టిఫికెట్లు పొందుతున్నారు. అదేవిధంగా భారతదేశంలోని అన్ని రాష్ట్రాల్లో కూడా వాడబలిజ కులస్తులకు చతిస్గడ్ మధ్యప్రదేశ్లో ఇస్తున్నట్లుగా ఎస్టీ సర్టిఫికెట్లు జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. మహారాష్ట్ర నాసిక్ లో పుట్టిన గోదావరి ప్రాణహిత ఇంద్రావతి మూడు నదులు కలిసి 14 65 కిలోమీటర్లు ప్రయాణం చేస్తూ ఆంధ్రప్రదేశ్ నరసాపురం వద్ద సముద్రంలో కలిసే అంతవరకు ఈ మూడు నదుల ఇరువైపులా కూడా ఓడ బలిజ కులస్తులు అత్యధిక జనాభా నివసిస్తున్న ప్రాంతం. ఈ ప్రాంతంలో వి ఏ డి ఏ బీసీ గురుకులాలు ఏర్పాటు చేయాలి గోదావరి ప్రాణహిత ఇంద్రావతి జీవ నదులలో పెంచే చాప పిల్లలపై చేపల వేట పై వాడ బలిజ కులస్తులకు హక్కులు కల్పించాలి. అని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కలసి వినతి పత్రాలు ఇవ్వాలని నిర్ణయించారు. త్వరలోనే వి ఏ డి ఏ కమిటీ అన్ని రాష్ట్రాల్లో పర్యటించి ఏ రాష్ట్రంలో ఎంతమంది వాడ బలిజ కులస్తులు ఉన్నారో సర్వే నిర్వహిస్తారు. అనంతరం అన్ని రాష్ట్రాల్లో రాష్ట్ర కమిటీలు జిల్లా కమిటీలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహారాష్ట్ర నాయకులు బద్దిరామయ్య, టేకుల సుధాకర్ పానం వెంకటేష్ అడ్వకేట్ గావురాల విలాస్ రావు పోలీస్ పానెం శంకర్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చింతూరు వెంకటరావు రాష్ట్ర ముఖ్య సలహాదారు తోట మల్లికార్జునరావు రాష్ట్ర యువ నాయకులు దర్ర దామోదర్ గార ఆనందు చింతూరు గాంధీ తోట నాగేశ్వరరావు చందు శంకర్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు మహేష్ కొమరం భీమ్ అధ్యక్షులు హనుమంతు తదితరులు పాల్గొన్నారు

# మేడారం భక్తులను సురక్షితంగా గమ్యాలకు చేర్చిన ఆర్టీసీ : ఎండి సజ్జనార్



హైదరాబాద్(ప్రశ్న న్యూస్)మేడారం సమ్మక్క సారలమ్మ మహాజాతర ప్రశాంతంగా ముగిసింది. గద్దెలపై కొలువుదీరిన తల్లులను లక్షలాది మంది భక్తులు దర్శించుకొని మొక్కులు చెల్లించుకు న్నారు. శనివారం సాయంత్రంతో జాతర ముగిసింది. మళ్లీ రెండేళ్లకు జాతరకు మళ్లొస్తం తల్లీ అంటూ భక్తులు ఇండ్లకు తిరుగు ప్రయాణమయ్యారు. జాతరపై టీఎస్ ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ ట్వీట్ చేశారు. లక్షలాది మంది భక్తులు ఆర్టీసీ బస్సుల్లో తరలివచ్చి అమ్మవార్లను దర్శించు కుని మొక్కులు సమర్పించుకున్నారని తెలిపారు. బస్సుల్లో తిరిగి క్షేమంగా తమ సొంతూళ్లకు చేరుకున్నారన్నారు. మేడారం జన జాతరకు వచ్చే భక్తులను సురక్షితంగా గమ్యస్థానా లకు చేరవేసిన ఆర్టీసీ కుటుంబానికి అభినంద నలు తెలిపారు. అతి తక్కువ సమయంలోనే మెరుగైన మౌలిక సదుపా యాలు కల్పించి భక్తులకు అసౌకర్యం కలిగించకుండా అధికారులు చర్యలు తీసు కున్నారని ప్రశంసించారు. మహాలక్ష్మి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ స్కీమ్‌ను జాతరలో సిబ్బంది విజయవంతంగా అమలు చేశారన్నారు. ఈ జాతరలో ప్రతి ఒక్క సిబ్బంది సేవాభావంతో విధులు నిర్వర్తించి ఉన్నత స్థాయి వృత్తి నైపుణ్యాన్ని కనబరి చారన్నారు. లక్షలాది మంది భక్తులను జాతరకు చేర్చే కీలకమైన, సంక్లిష్ట మైన పనిని సమష్టి కృషితో విజయవంతంగా పూర్తి చేశారన్నారు. ప్రయాణ సమయంలో భక్తులు ఆర్టీసీ సిబ్బందికి ఎంతగానో సహకరించా రని పెద్ద సంఖ్యలో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి ప్రజా రవాణా వ్యవస్థను ఆదరి స్తున్నామని, ప్రోత్సహిస్తు న్నామని మరోసారి నిరూపించారంటూ కొనియాడారు. మేడారం మహాజాతరలో ఆర్టీసీ సేవలను వినియో గించుకుని, సిబ్బందికి సహకరించిన భక్తులందరికీ ప్రత్యేక సజ్జనార్ కృతజ్ఞ తలు తెలిపారు.

# సాహసోపేతంగా జంపన్న వాగులోకి దిగి మృతదేహాన్ని వెలికి తీసిన ములుగు జిల్లా పోలీస్



మేడారం(ప్రశ్న న్యూస్) జాతర సందర్భంగా కాలాడేరా మలక్ పేట్ హైదరాబాద్ కు చెందిన రోహిత్ లాల్ సన్ ఆఫ్ మున్నా లాల్ 21 సంవత్సరాలు. స్థానిక తన స్నేహితునితో కలిసి చిలకలగుట్ట వెనుక భాగంలో ఉన్న దయ్యాల మడుగు అనే ప్రదేశంలో ఈత గొడుతూ ప్రమాదవశాత్తు మృతిచెందగా సమాచారం అందుకున్న ఎస్ బి ఇన్స్పెక్టర్ కిరణ్ సి సి ఎస్ సి ఐ శ్రీనివాస్ సాహసోపేతంగా జంపన్న వాగులోకి స్వయంగా దిగి రెండున్నర గంటల పాటు శ్రమించి మృతదేహాన్ని వెలికి తీసి తమ బంధువులకు అప్పగించారు. అనంతరం ములుగు ఏరియా హాస్పటల్ కు తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. చనిపోయిన రోహిత్ లాల్ వారి బంధువులు ములుగు జిల్లా పోలీస్ కి అత్యంత ధైర్య సాహసోపేతాలు ప్రదర్శించి మృతదేహాన్ని వెలికి తీసి తమకు అప్పగించిన ఎస్ బి సీఐ కిరణ్. సీఐ శ్రీనివాస్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# మేడారం మహా జాతరలో ఉద్యోగుల పనితీరు అభినందనీయం : మంత్రి సీతక్క

**జాతర విజయవంతం చేయడానికి కృషి చేసిన ప్రతి ఉద్యోగికి ప్రత్యేక ధన్యవాదాలు.**



మేడారం(ప్రశ్న న్యూస్) సమ్మక్క సారమ్మ మహా జాతరలో విధులు నిర్వర్తించిన అధికారులకు మేడారం అమ్మవార్ల గద్దేల ప్రాంగణం లో మంత్రి సీతక్క చిరు సత్కార సన్మాన కార్యక్రమం. నిర్వహించారు. ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ అంకిత్ . జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి శ్రీజ. అదనపు కలెక్టర్ రెవెన్యూ వేణు గోపాల్ . డీఎస్పీ రవీందర్ లను శాలువా మెమెంటో లతో మంత్రి సీతక్క సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ కుంభమేళాగా ప్రసిద్ధి చెందిన శ్రీ సమ్మక్క సాలమ్మ మహా జాతరను విజయవంతం చేయడానికి కృషి చేసిన ప్రతి ఉద్యోగి పనితీరు ప్రశంసనీయమని. జాతరలో విధులు నిర్వర్తించడానికి వచ్చిన ఇతర జిల్లాల ఉద్యోగులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా అహర్నిశలు కష్టపడ్డ 20 శాఖలకు చెందిన అధికారుల పనితీరు అభినందనీయం అని జాతర లో ఉద్యోగులు తమ అనుభవాన్ని ఒక లేఖ రూపం లో అందించాలని వచ్చే జాతరలో భక్తులకు మరిన్ని మెరుగైన సేవలు అదించడానికి మి సూచనలు సలహాలు పాటిస్తామని అన్నారు. వచ్చే జాతరలో శాశ్వత అభివృద్ధి పనులతో భక్తులకు మరిన్ని మెరుగైన సేవలు అందించాలని తెలిపారు. జాతర ముగిసిన అనంతరం భక్తుల రద్దీ కొనసాగుతుందని ముఖ్యంగా జాతర ముగిసిన అనంతరం పారిశుద్ధ్య పనులు మేడారం పరిసర ప్రాంతాల్లో నిరంతరం జరిగేలా చూడాలని అన్నారు. అనంతరం జిల్లా అధికారులు మంత్రి సీతక్క ను శాలువాతో సత్కరించారు. ఈ సన్మాన కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి అలెం అప్పయ్య, పంచాయతీ అధికారి వెంకయ్య,దేవాదాయ శాఖ అధికారి రాజేందర్ , స్థానిక రెవెన్యూ అధికారి రవీందర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వైభవంగా గంగపుత్రుల గంగా పరమేశ్వరుల కల్యాణం

**ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే ముఠా గోపాల్**

**కరీంనగర్ (ప్రశ్న న్యూస్)** కరీంనగర్ గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో అంగరంగా వైభవంగా శ్రీ గంగా పరమేశ్వరుల కల్యాణాన్ని జరిపించారు. జిల్లా అధ్యక్షులు కూర ధర్మరాజ్, కార్యనిర్వహక అధ్యక్షులు డోలి రాజన్న, ఆలయ కమిటీ అధ్యక్షులు సేర్వ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు కులదైవం గంగమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. అనంతరం 11.30కి పుబ్బ నక్షత్రయుక్త వృషభలగ్న పుష్కరాంశ శుభముహూర్తం సమయంలో గంగా పరమేశ్వరుల కల్యాణాన్ని జరిపించారు.

**గంగపుత్రులు ఎదగాలి : ముఠా గోపాల్**

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ హాజరయ్యారు. సాయంత్రం 4 గంటలకు గంగమాత తెప్పోత్సవం చేపట్టారు. సాయంత్రం 5 గంటలకు గంగా హారతి కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. గంగపుత్రలంతా సాంస్కృతికంగా, సామాజికంగా ముందుకు వెళ్లాలని శాసనసభ్యుడు ముఠా గోపాల్ ఆకాంక్షించారు. అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలను భక్తులందరికీ అందజేశారు. కార్యక్రమంలో ముఠా నరేశ్ , డోలి రాజన్న , కనకరాజు , ఆర్కే ప్రసాద్ , ధీటి రాంచందర్ సహా పెద్ద ఎత్తున జిల్లా గంగపుత్రులు హాజరయ్యారు.



ప్రజాప్రశ్న



# సంపాదకీయం

## యెల్లో సేనలు డీలా!

పెత్తందారు ప్రమాదకరమైనవాడు. వాడు దశకంఠుడిలా కనిపి స్తాడు. మహాబలాఢ్యునిగా గోచరిస్తాడు. నల్లధనం కొండ మీద పడగవిప్పి కూర్చున్న నల్లతాచు వాడు. కనుక భయంకరంగానే కనిపిస్తాడు. వేయి పడగల కర్కోటకుడు పెత్తందారు. ఒక్కో వ్యవస్థలోకి ఒక్కో పడగను దూర్చి ప్రజాస్వామ్యాన్ని చెరపట్టిన విషసర్పం వాడు. ఆ సర్పరాజు పేరు ఏదైనా కావచ్చు. తక్షకుడు, కర్కోటకుడు, కాలకేయుడు, పింజారకుడు, చంద్రబాబు నాయుడు, రామోజీరావు... ఇలా! పేరేదైనా సరే పెత్తందార్ల దోపిడీకి కాపుకాయడమే ఆ రాజు పని. భయంకరంగా కనిపి స్తున్నాడని వాడికి భయపడితే పేదల బతుకులు ఎప్పటికీ మారవు. మన ఏడున్నర దశాబ్దాల ప్రజాస్వామ్యం ఇదే విషయాన్ని నిరూపించింది. ఈ విషసర్పపు కోరలు పీకేస్తేనే పేదలకు శాప విమోచనం దొరుకుతుంది. ఆ పని చేయడానికి నేను సిద్ధమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటిస్తున్నారు. తనతో కలిసి నడవడానికి సిద్ధమా అని ప్రశ్నిస్తూ జనసామాన్యాన్ని ఆయన సమాయత్తం చేస్తున్నారు. పేద పిల్లలకు బంట్రోతు చదువులు... సంపన్నులకు దొరబాబు చదువులా? ఎన్నాళ్లీ దుర్నీతి? ఇది ప్రజాస్వా మ్యమా... పెత్తందారీస్వామ్యమా?... ఇన్నాళ్లూ పెత్తందారీ స్వామ్యమే విద్యారంగాన్ని పరిపాలించింది. ఈ దుష్పాలన ఇంకానా... ఇకపై చెల్లదని ఐదేళ్ల కింద జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో చాటింపు వేశారు. ఒక్క చదువే కాదు, సమస్త జీవన రంగాల్లోని అమానవీయత, అసమానతలపై ఆయన యుద్ధం ప్రకటించారు. రాజ్యాంగం ప్రసాదించిన సమాన అవకాశాలను అందిపుచ్చుకునే సామర్థ్యాన్ని పేదవర్గాలకు సమకూర్చేందుకు కొన్ని ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టారు. నవయుగానికి అవసరమైన 'మాగ్నాకార్టా'ను తనదైన పద్ధతిలో అమలు చేయడం ప్రారంభించారు. అది సత్ఫలితాలనిస్తున్నది. రెండేళ్లు కోవిడ్ కోతకు గురైన ఈ అయిదేళ్ల పదవీ కాలంలోనే వైఎస్ జగన్ ప్రభుత్వం అద్భుతాలు చేసి చూపెట్టింది. ఒకపక్క ఆర్థికాభివృద్ధి సూచికలు ఊర్ధ్వ చలనాన్ని సూచిస్తుంటే, అదే సమయంలో మానవాభివృద్ధి సూచికలు కూడా అంతకంటే వేగంగా పరుగులు తీశాయి. ఇది గతంలో ఎన్నడూ చూడని అనుభవం. మానవాభివృద్ధిరంగంలో జగన్ ప్రభుత్వం చేస్తున్న వ్యయం ఇంకో పది పదిహేనేళ్లలో సమాజాన్ని ఉన్నత స్థాయికి చేర్చబోతున్నదని పలువురు ఆర్థిక నిపుణులు అంచనాలు వేస్తున్నారు. కొన్ని రకాల సంక్షేమ కార్యక్రమాలపై చేసే వ్యయాన్ని గతంలో కొందరు ఆర్థికవేత్తలు తప్పుపట్టేవారు. 'గుడ్ ఫిలాసఫీ బట్ బ్యాడ్ ఎకనామిక్స్' అంటూ వెటకారం చేసేవారు. కానీ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం భారీ ఎత్తున చేపట్టిన మానవాభివృద్ధి కార్యక్రమాల్లో ఏ ఒక్కదానిపైనా ఆర్థికవేత్తలు ఇటువంటి వ్యాఖ్యానం చేయకపోవడం విశేషం. పైపెచ్చు ఈ ప్రభుత్వం చేపట్టిన ప్రతి కార్యక్రమం కూడా 'గుడ్ ఫిలాసఫీ అండ్ గుడ్ ఎకనామిక్స్'గా పరిగణన పొందాయి. అందువల్లనే అవి సత్ఫలితాలనిస్తున్నాయి. మానవాభివృద్ధి సూచికల్లో, స్థూల ఉత్పత్తి పెరుగుదలలో, ఉపాధి కల్పనలో ఆ ప్రభావం స్పష్టంగా కనిపిస్తున్నది. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లోని పేద వర్గాల్లో ఒక గొప్ప రాజకీయ చైతన్యం తొణికిసలాడుతున్నది. సాధికారతలోని ఆత్మగౌరవ భావన వారి అనుభవంలోకి నెమ్మదిగా ప్రవేశి స్తున్నది. సాధికారత పథంలో మహిళలు ముందడుగు వేశారు. ఈ కారణాల వలన రాష్ట్రంలో వైఎస్ జగన్ రాజకీయ శిబిరం శత్రు దుర్భేద్యంగా కనిపిస్తున్నది. అతి భయంకరుడూ, గండర గండడనుకున్న పెత్తందారులను తరిమికొట్టొచ్చన్న భావన బల పడుతున్నది. ఈ పెత్తందారీ శిబిరానికి తెలుగు నాట కాపలా దార్లయిన సర్పరాజులు చంద్రబాబు, రామోజీ వగైరాలని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. చంద్రబాబు పార్టీ కూడా చాలా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తామని చెబుతున్నది కదా! మరి వాళ్లెట్లా పెత్తందారీ వర్గాల ప్రతినిధులవుతారు? ఈ సంశయం కొంతమందికి కలగవచ్చు. చంద్రబాబు పార్టీది పూటకూళ్ల సంక్షేమ సిద్ధాంతం. అన్న క్యాంటీన్లు, అక్క క్యాంటీన్లకు ఇందులో ప్రాధాన్యం ఉంటుంది. ప్రతి సంక్షేమ పథకం వెనుక ఒక ఫిలాసఫీ ఉండాలి. ఆ పథకాన్ని అమలు చేయడం వల్ల లబ్ధిదారుకు కలిగేది తాత్కాలిక ఉపశ మనమైతే దాన్ని కంటితుడుపు సంక్షేమమంటారు. తాత్కాలిక ఉపశమనంతోపాటు లబ్ధిదారుని అభ్యున్నతికీ, సాధికారతకూ ఉపయోగపడే విధంగా పథకాన్ని డిజైన్ చేస్తే అది మానవాభి వృద్ధి పథకం కింద లెక్క. ఉదాహరణకు పేద జంటలకు పెళ్లి కానుక అందజేసే పథకాన్ని చంద్రబాబు కూడా అమలు చేశారు. పద్దెనిమిది వేల అర్హులైన జంటలకు ఎగవేసినందువల్ల తర్వాత వచ్చిన జగన్ ప్రభుత్వం వారికి చెల్లించిందనేది వేరే విషయం. దాన్ని కాసేపు పక్కన పెడదాం. ఇదే పథకాన్ని 'కల్యాణమస్తు' పేరుతో జగన్ ప్రభుత్వం కూడా అమలు చేసింది. కానీ అది కాదు అసలు విషయం. పథకానికి అర్హత ప్రమాణాలను కొత్తగా నిర్దేశించింది. వధువుకు 18 యేళ్లు, వరుడికి 21 యేళ్లు వయఃపరిమితి చట్టపరమైన నిబంధన. దాన్ని కచ్చితంగా అమలుచేయాలని నిర్ణయించింది. దాంతో పాటు పదవ తరగతి ఉత్తీర్ణతను కూడా అర్హతగా చేర్చింది. అందువల్ల తప్పనిసరి టెన్త్ పాసవుతారు. ఆడపిల్లలకు పెళ్లి కోసం ఇంకో మూడేళ్ల గడువుంటుంది. ఇంటర్ వరకూ 'అమ్మ ఒడి' కూడా లభిస్తున్నందువల్ల ఆ పిల్లలు కచ్చితంగా ఇంటర్ కూడా పూర్తి చేస్తారు. డిగ్రీలో చేరుతారు. ఈ విధంగా ఒక్కో సంక్షేమ పథకాన్ని వారి కాళ్ల మీద నిలబడటానికి తోడ్పతే విధంగా డిజైన్ చేశారు. ఇది ఉదాహరణ మాత్రమే! జగన్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమం వెనుక ఇటువంటి ఎంపవర్‌మెంట్ ఫిలాసఫీ ఉంటుంది. ఈ ఫిలాసఫీ సంక్షేమ పథకాలకు మాత్రమే పరిమితం కాలేదు. ప్రభుత్వ ప్రాధమ్యాల్లో కూడా ఇది ప్రతిఫలిస్తుంది. విద్య, వైద్యం, వ్యవసాయం, స్వయం ఉపాధి వంటి రంగాలకు అత్యున్నత ప్రాధాన్యతనిస్తూ పేదవర్గాల ప్రజలు కూడా పెద్ద వారితో సమానంగా నిలబడేందుకు అవకాశాలు కల్పించింది. ఇండియాలోని అత్యున్నతస్థాయి కార్పొరేట్ విద్యను రాష్ట్రంలోని పేద విద్యార్థి కూడా అభ్యసించగలిగే ఏర్పాట్లు చేసింది. నాణ్య మైన వైద్యం పేదల ఇళ్ల వాకిళ్లకు చేరువైంది. చిన్న సన్నకారు రైతులు కూడా లాభసాటి సేద్యం చేయడానికి అనేక కార్య క్రమాలను అమలుచేస్తూ ఆర్‌బీకే సెంటర్ల పేరుతో గ్రామ గ్రామానా ఊతకర్రలను నిలబెట్టింది. పేదవర్గాల తలరాతలు మార్చే ఇటువంటి ప్రాధమ్యాలు చంద్రబాబు సర్కారులో కని పించలేదు. విభజిత రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలో చంద్రబాబు దేనికి ప్రాధాన్యతనిచ్చారో అందరికీ తెలిసిందే. అమరావతి సింగిల్ పాయింట్ ఎజెండా. అదో అతి పెద్ద రియల్ ఎస్టేట్ వెంచర్. కాంట్రాక్టర్లకూ, పెట్టుబడులు పెట్టిన పెత్తందార్లకూ మాత్రమే ఉపయోగపడే ఎజెండా. ఒక తాత్కాలిక సెక్రటేరియట్‌ను కట్టి అందులో 30 శాతం కమిషన్‌ను తీసుకున్నట్టు ఇప్పుడు ఆధారాలు లభించాయి. పోలవరం ప్రాజెక్టును చంద్రబాబు ఏటీఎమ్‌గా మార్చు కున్నారని ఈ దేశ ప్రధాని స్వయంగా చెప్పిన విషయాన్ని ఈ రాష్ట్ర ప్రజలు ఇంకా మరచిపోలేదు. కమిషన్ల కక్కుర్తికి ప్రతిష్ఠాత్మకమైన పోలవరాన్ని ఆయన బలిపెట్టారు. నాసిరకం పనుల కారణంగా డయాఫ్రమ్ వాల్ దెబ్బతిని పనుల్లో అవాంఛ నీయమైన ఆలస్యం జరిగింది. ఆంధ్రప్రదేశ్ ప్రజానీకానికి ఈ రకంగా చంద్రబాబు తీరని ద్రోహం చేసిన వారయ్యారు. ఇదొక్కటే కాదు ఆయన ప్రభుత్వ ప్రాధమ్యాల వల్ల భారీగా లబ్ధిపొందిన వారు ఆయన, ఆయన ఆంతరంగికులు, కాంట్రా క్టర్లు, సంపన్నులు. చిల్లర లబ్ధి పొందిన వాళ్లు జన్మభూమి కమిటీల్లోని టీడీపీ కార్యకర్తలు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ ప్రాధమ్యాల వల్ల లబ్ధి పొందినవారు రాష్ట్రంలోని 85 శాతం కుటుంబాల ప్రజలు. ఈ ప్రాధమ్యాల కారణంగానే జగన్ ప్రభుత్వానికి 'పేదల ప్రభుత్వం' అనే పేరు వచ్చింది. ఈ ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించే తెలుగుదేశం, యెల్లో మీడియా కూటమికి పెత్తందార్లు అనే పేరు వచ్చింది. ఇంగ్లీషు మీడియం, అంతర్జాతీయ స్థాయి బోధనా పద్ధతులు మన పేదవర్గాల భవిష్యత్తును సుంద రంగా మార్చివేస్తాయి. జగన్ ప్రభుత్వ వైద్య విధానాలు బీదా బిక్కీ తేడా లేకుండా ఆరోగ్య సమాజాన్ని నిర్మిస్తాయి. వ్యవసాయ విధానాలు సాగుబాటను సంపన్నం చేస్తాయి. ఈ విధా నాలను వ్యతిరేకిస్తున్నారు కనుకనే వారిని పెత్తందారుల తొత్తులుగా పరిగణించవలసి వస్తున్నది. ఈ ఫిలాసఫీని పక్కన పెట్టి జగన్‌మోహన్‌రెడ్డి పేదవాడా? ఆయనది పేదల ప్రభుత్వం ఎట్లా అవుతుందని చంద్రబాబు, ఆయన దత్తపుత్రుడు వితండవాదాన్ని లేవదీస్తున్నారు. ఒక నాయకుడు ధనికుడా, పేద వాడా అన్నది కాదు సమస్య. ఆ నాయకుని విధా నాలు ఎవరి పురోభివృద్ధికి తోడ్పడుతున్నాయనేదే ముఖ్యం. ఆ లెక్కన జగన్ ప్రభుత్వం నిస్సందేహంగా పేదల ప్రభుత్వమే! చంద్రబాబు పార్టీ పెత్తందార్ల వేదికే! రాష్ట్రంలోని పేదవర్గాల్లో ఈ రకమైన అవగాహన బలపడు తున్నది. ఫలితంగా పెత్తందారీ రాజకీయ శిబిరం తీవ్ర సంక్షోభంలోకి కూరుకొని పోయింది. జనసేన పార్టీని తన ప్రయో జనాలకోసం చంద్రబాబే పెట్టించాడనే అభిప్రాయానికి తాజా అభ్యర్థుల ప్రకటన మరింత బలం చేకూర్చింది. కనీసం మూడో వంతు సీట్లయినా వస్తాయని ఆశిస్తున్న జనసేన కార్యకర్తలు 24 సీట్ల లెక్కతో తీవ్ర నిరాశలో కూరుకొని పోయారు. ఈ రెండు పార్టీల బలంతోనే జగన్ పార్టీని ఎదుర్కో లేమనీ, బీజేపీని కూడా తమ తరఫున రంగంలోకి దించాలనేది చంద్రబాబు తలపోత. బీజేపీ వాళ్లు తనవంటి ఊసరవెల్లిని నమ్ముతారో లేదోనని నాలుగేళ్లుగా పవన్ కల్యాణ్ ద్వారా లాబీయింగ్ నడిపిస్తున్నారు. అదేకాకుండా తన సొంత మనుషులను కూడా ఆ పార్టీలోకి జొప్పించారు. ఇప్పటివరకు బీజేపీ ఈ కూటమిలో చేరుతుందో లేదో స్పష్టత లేదు. పరిస్థితులను గమనిస్తుంటే చంద్రబాబు వంటి మోసకారి నేతను నమ్మలేమని బీజేపీ భావిస్తున్నట్టు కనిపిస్తున్నది. అదే నిజమైతే చంద్రబాబు –పవన్ పార్టీలే కూటమిగా పోటీ చేయాలి. 24 సీట్లతో జూనియర్ భాగస్వామి పాత్ర పవన్‌ది. ఈ మాత్రం సీట్లకే ఎన్ని గంభీరోపన్యాసాలు చేశారు పవన్? వాళ్లు 'సిద్ధం' అంటే మేము 'యుద్ధ'మని మొన్ననే ఆయన గర్జించి నట్టు కూడా గుర్తు. ఒకసారెప్పుడో జనసేన కార్యకర్తల సభలో అభిమానులు 'సీఎం... సీఎం' అనే నినాదాలు చేశారు. అందుకు పవన్ చెప్పిన సమాధానం ఏమిటి? 'మొన్నటి ఎన్నికల్లో కనీసం 40 సీట్లలో గెలిపించి ఉన్నట్లయితే సీఎం పదవి అడిగేవాడిని. ఇప్పుడెలా అడుగుతామ'ని అశక్తతను ప్రకటించాడు. ఇప్పుడు కూడా అంతే! 40 సీట్లలో పోటీ కూడా చేయడం లేదు. పోటీ చేస్తున్న 24 సీట్లలో పావలా పర్సెంట్ గెలిచినా 6 సీట్లే. కనుక ఐదేళ్ల తర్వాత వచ్చే ఎన్నికల్లో కూడా ఆయన సీఎం పదవి అడగలేరు.

## సృష్టి ఆరంభంలో శివుడు నిర్మించుకున్న

# ప్రత్యేక పుణ్యస్థలమే కాశీ

### కాశీ విశిష్టత

- "విశ్వేశ్వరా విరూపాక్ష
- విశ్వరూప సదాశివ
- శరణం భవ భూతేశ
- శంకర కరుణాకర
- హర హర మహాదేవ
- శంభో సర్వోత్తమ
- నీలకంఠ నమోస్తుతే"








కాశీ పుణ్యక్షేత్రం గురించి దాని వైభవాన్ని గురించి ఎంత చెప్పినను తక్కువే, ఈ స్థల మహత్యం గురించి సంపూర్ణంగా వివరించడం అంటే దేవతలకు కూడా సాధ్యం కాదేమో. హిందువులు తమ జీవితంలో ఒక్క సారైనా ఈ దివ్యమైన క్షేత్రాన్ని దర్శించి తీరాలి. ఈ క్షేత్ర దర్శనం వలన బ్యాహ్ సౌందర్య దృశ్యాల కంటే అంతర్ముఖ ప్రయాణానికి సోపానం అవుతుంది. చిత్త శుద్ధితో ఎవరైతే ఈ స్థలాన్ని దర్శిస్తారో వారి లోపల అనేక మార్పులు కలిగి , ఆత్మా జ్ఞానం కలిగిస్తుంది.

కాశీ పట్టణం గొడుగు లాంటి పంచ క్రోశాల పరిధిలో ఏర్పడ్డ భూభాగం. ఇది లింగాకార పరమేశ్వర స్వరూపం కలిగి ధనుస్సాకారంలో ఉంటుంది. కాశీ క్షేత్రం అనేది బ్రహ్మ దేవుని సృష్టి లోనిది కాదు.విష్ణుమూర్తి హృదయం నుండి వెలువడి సృష్టి ఆరంభంలో శివుడు నిర్మించుకున్న ప్రత్యేక పుణ్యస్థలం. ప్రపంచానికి ఆధ్యాత్మిక రాజధాని. అతి ప్రాచీనమైన ప్రపంచ సాంస్కృతిక సుందర నగరం.

### స్వయంగా శివుడు నివాస ముండే నగరం.

ప్రళయకాలంలో మునుగని అతి ప్రాచీన పట్టణం. శివుడు ప్రళయ కాలంలో తన త్రిశూలంతో కాశీని పై కెత్తి కాపాడతాడని మన పురాణాలు తెలుపుచున్నాయి. భువి పై ఉన్న సప్త మోక్ష ద్వారాలలో కాశీ ఒకటి, కాశీ ద్వాదశ జోతిర్లింగాలలో కెల్లా శ్రేష్ఠమైనది.

### పద్నాలుగు భువన భాండాలలో విశేషమైన స్థలం.

కాశీలో గంగా స్నానం, బిందు మాధవ దర్శనం, అనంతరం మొదట డిండి వినాయకుడు, విశ్వనాథుడు, విశాలాక్షి,ఎన్నో జన్మల పుణ్యం ఉంటే తప్ప క్షేత్ర పాలకుడు బైరవుడు జీవిని కాశీ లోనికి అనుమతించడు. కాశీలో మరణించిన వారికి యమ బాధ తప్పి పునర్జన్మ అంటు ఉండదు. కాశీలో ప్రవేశించిన జీవి యొక్క చిట్టా చిత్రగుప్తుని నుండి మాయమై కాలభైరవుని వద్దకు చేరుతుంది అని పెద్దలు చెబుతారు. అప్పుడుడిండి గణపతి, కాలభైరవుడు పరిశీలించి యమ యాతన కంటే 32 రెట్లు అధిక శిక్షలు విధించి మరు జన్మ లేకుండా చేస్తాడు. కాబట్టి కాశీలో కాలభైరవ దర్శనం తరవాత పూజారులు వీపుపై కొట్టి దర్శించిన వారు కాశీ దాటి వెళ్లి పోయినా పాపాలు అంటకుండా రక్షగా నల్లని కాశీ దారం కడతారు.కాశీ వాసం చేసే వారికి సమస్త యాగాలు, తపస్సులు చేసిన పుణ్యంతో పాటు అన్ని చక్రాలు ఉత్తేజితమైతాయి. కాశీలో మరణించిన ప్రతి జీవికి శివుడు దర్శనమిచ్చి వారి కుడి చెవిలో తారక మంత్రం పలికి మోక్షం ప్రసాదిస్తాడు.అందుకే కాశ్యాన్తు మరణాన్ ముక్తి అని శాస్త్ర వచనం కాబట్టే చివరి దశ జీవితం చాలా మంది కాశీలో గడుపుతారు. మరణించిన వారి ఆస్తికలు కాశీ గంగలో కలిపితే గతించిన వారు మళ్ళీ కాశీలో జన్మించి స్వయంగా విశ్వనాథుని సేవకు అంకితమవుతాలు

### గంగా స్నానం పాపవిమోచనం

గో ముఖం నుండి బయలు దేరే గంగమ్మ విచిత్రంగా దారి మళ్లీ దక్షిణ దిశగా ప్రవహించి దన్నుసాకారపు కాశీ పట్టణాన్ని చుట్టి తిరిగి తన దారిలో ప్రవహిస్తుంది ఎంత కరువు వచ్చినను గంగమ్మ కాశీ ఘాట్లను వదిలి దూరం జరగలేదు. గంగానదిలో స్నానం చేసి విశ్వనాథుని దర్శించుకుంటే పాపపరిహారం జరుగుతుందని భక్తుల విశ్వాసం.

### కాశీలోని కొన్ని వింతలు

కాశీలో గ్రద్దలు ఎగరవు, గోవులు పొడవవు, బల్లులు అరవవు, శవాలు వాసన పట్టవు, కాశీలో మరణించిన ప్రతి జీవి కుడి చెవి పైకి లేచి ఉంటుంది. కాశీలో మందిరం చుట్టు అనేక చిన్న చిన్న సందులను కలిగి అనేక వలయాకారాల్లో చుట్టినట్టు ఉండి ఒక పద్మవ్యూహం లాగా కొత్త వారికి జాడ దొరక కుండా ఉంటుంది. ఇక్కడ అనేక సుందరవనాలు, పూలచెట్ల మధ్య ఉన్న మందిరాన్ని విదేశీ దండ యాత్రికుల దాడుల నుండి కాపాడు కోవడానికి ప్రజలంతా గుడి చుట్టు పెద్ద పెద్ద బంగళాలు కట్టి శత్రు సైనికులకు దారి లేకుండా చేసినారు. అనేక దేశాల నుండి పెద్ద పెద్ద శాస్త్ర వేత్తలు వచ్చి కాశీలో అనేక పరిశోధనలు జరిపి ఆశ్చర్య పోయారు. అసలు ఈ కాస్మోర్స్ ఎక్కడి నుండి వస్తున్నాయి. అప్పటి పూర్వీకులు శక్తి చలనం వున్న చోటల్లా మందిరాలు నిర్మించారు. అంత పరిజ్ఞానం ఆ రోజుల్లో వారికి ఎక్కడిది అని ఆశ్చర్యానికి గురిచేసేలా ఉంటాయి. కాశీ విశ్వేశ్వరునికి శవ భస్మ లేపనంతో పూజ ప్రారంభిస్తారు. కాశీలోని పరాన్న భుక్తేశ్వరుణ్ణి దర్శిస్తే జీవికి పరుల అన్నం తిన్న ఋణం నుండి ముక్తి లభిస్తుంది. కాశీ క్షేత్రంలో పుణ్యం చేస్తే కోటి రెట్ల ఫలితం ఉంటుంది, పాపం చేసినను కోటి రెట్ల పాపం అంటుతుంది. విశ్వనాథున్ని అభిషేకించిన తరవాత భక్తుల చేతి రేఖలు మారి పోతాయి అంటారు. ఇక్కడి శక్తి పీఠం విశాలాక్షి అమ్మవారు జగమంతటికి అన్నం పెట్టే అన్నపూర్ణ దేవి నివాస స్థలం కాశీ. ప్రపంచంలోని అన్ని భాషలకు తల్లిగా అతి ప్రాచీన సంస్కృత పీఠం కాశీ లోనే వున్నది.

కాశీలో గంగమ్మ తీరాన 84 ఘాట్లు వున్నాయి. ఇందులో దేవతలు, ఋషులు, రాజులతో పాటు ఎందరో తమ తపశ్శక్తితో నిర్మించినవి ఎన్నో వున్నాయి. గంగానది ఒడ్డున ఉన్న కాశీ విశ్వనాథ దేవాలయం హిందు మతంలో అత్యంత పవిత్ర స్థలాలలో ఒకటిగా గుర్తింపు ఉంది. కాశీ విశ్వనాథ ఆలయం లోపల విశ్వనాథ జ్యోతిర్లింగం ఉంది. ఆధ్యాత్మిక చరిత్రలో విశ్వనాథ్ జ్యోతిర్లింగానికి ప్రత్యేకమైన విశిష్ట ప్రాముఖ్యత ఉంది. ఆలయాన్ని సందర్శించి గంగా నదిలో స్నానం చేయడం మోక్ష (విముక్తి) మార్గంలో నడిపిస్తుందని ప్రగాఢ విశ్వాసం. అందువల్ల, ప్రతి హిందువు తమ జీవితకాలంలో కనీసం ఒక్కసారైనా ఈ ప్రదేశాన్ని సందర్శించడానికి తాపత్రయ పడతారు. ఆలయానికి తీర్థయాత్ర చేసిన తర్వాత కనీసం ఒక కోరికనైనా వదులుకోవాలనే సంప్రదాయం కూడా ఉంది, తీర్థయాత్రలో భాగంగా తమిళనాడులోని రామేశ్వరంలోని ఆలయాన్ని సందర్శించడం ఒక భాగం. అనేక మంది హిందువులు కాశీయాత్ర తర్వాత రామేశ్వరం క్షేత్రాన్ని సందర్శిస్తేగాని యాత పరిపూర్ణం కాదని విశ్వసిస్తారు. కాశీ గంగా తీర్థం తీసుకు వచ్చి రామేశ్వరం సముద్రంలో కలిపితేనే కాశీయాత్ర ఫలితం దక్కుతుందని, దేశంలోని సకల తీర్థాలను చూసిన ఫలం దక్కుతుందని హిందువుల విశ్వాసం. కాశీ విశ్వనాథ దేవాలయం యొక్క అపారమైన ప్రజాదరణ, పవిత్రత కారణంగా, దేశంలో వందలాది దేవాలయాలు ఒకే నిర్మాణ శైలిలో నిర్మించబడ్డాయి. నిజమైన భక్తుడు శివుడిని నిశ్చలమైన మనస్సుతో ఆరాధించడం వల్ల సంసారం నుండి విముక్తిని పొంది మరణానంతరం నేరుగా కైలాసానికి చేరుతారని, కాశీ విశ్వనాథ్ ఆలయంలో సహజంగా మరణించే వ్యక్తుల చెవుల్లో శివుడే మోక్ష మంత్రాన్ని ఉపదేశిస్తాడని భక్తుల ప్రగాఢ విశ్వాసం.

### కాశీలోని కొన్ని ఘాట్లు వాటి ప్రాముఖ్యత

#### దశాశ్వమేధఘాట్

బ్రహ్మ దేవుడు పది సార్లు అశ్వమేధ యాగం చేసింది ఇక్కడే. రోజూ సాయంకాల సమయంలో విశేషమైన గంగాహారతి జరుగుతుంది. ఈ హారతి చూడడానికి రెండు కళ్ళు సరిపోవు. ఎంతటి వారికైనా ఇక్కడ భక్తి పరవళ్ళు తొక్కుతుంది.

#### ప్రయాగ్ ఘాట్

ఇక్కడ భూగర్భంలో గంగతో యమునా, సరస్వతిలు కలుస్తాయి.

#### సోమేశ్వర్ ఘాట్

చంద్రుని చేత నిర్మితమైనది.

#### మీర్ ఘాట్

సతీదేవీ కన్ను పడిన స్థలం. విశాలాక్షి దేవి శక్తి పీఠం. ఇక్కడే యముడు ప్రతిష్ఠించిన లింగం ఉంటుంది.

#### నేపాలీ ఘాట్

పశుపతినాథ్ మందిరం బంగారు కలశంతో నేపాల్ రాజు కట్టినాడు.

#### మణి కర్ణికా ఘాట్

ఇది కాశీలో మొట్ట మొదటిది. దీనిని విష్ణు దేవుడు స్వయంగా సుదర్శన చక్రంతో తవ్వి నిర్మించాడు.

ఇక్కడ సకల దేవతలు స్నానం చేస్తారు. ఇక్కడ గంగ నిర్మలంగా పారుతుంది. ఇక్కడ మధ్యాహ్నం సమయంలో ఎవరైనా సుచేల స్నానం చేస్తే వారికి జన్మ జన్మల పాపాలు తొలిగి పోతాయి. జీవికి ఎంత పుణ్యం ప్రాప్తిస్తుందో చతుర్ముఖ బ్రహ్మ దేవుడు కూడా వర్ణించలేడట.

#### విశ్వేశ్వర్ ఘాట్

ఇప్పుడు సింధియా ఘాట్ అంటారు. ఇక్కడే అహల్యా బాయి తపస్సు చేసింది. ఇక్కడ స్నానం చేసే బిందు మాధవున్ని దర్శిస్తారు.

#### పంచగంగా ఘాట్

ఇక్కడే భూ గర్భం నుండి గంగలో ఐదు నదులు కలుస్తాయి.

#### గాయ్ ఘాట్

ఇక్కడ గోపూజ జరుగుతుంది.

#### తులసి ఘాట్

తులసిదాస్ సాధన చేసి రామచరితమానస్ లిఖించమని శివుని ఆదేశం పొందినది స్థలం.

#### హనుమాన్ ఘాట్

ఇక్కడ జరిగే రామ కథ వినడానికి హనుమంతుడు వస్తుంటాడు. ఇక్కడే సూర్యుడు తపస్సు చేసి అనేక శక్తులు పొందిన లోలార్క్ కుండం ఉన్నది ఇక్కడే శ్రీ వల్లభాచార్యులు జన్మించారు.

#### అస్సిఘాట్

పూర్వం దుర్గా దేవి శుంభ, నిశుంభ అను రాక్షసులను చంపిన ఖడ్గంను ఇక్కడ వేయడం వల్ల ఇక్కడ ఒక తీర్థంగా ఉద్భవించింది.

#### హరిశ్చంద్రఘాట్

సర్వం పోగొట్టుకొని హరిశ్చంద్రుడు ఇక్కడ శవ దహనం చేసే కూలీగా పని చేసి, దైవ పరీక్షలో నెగ్గి తన రాజ్యాన్ని పొందినాడు, ఈ రోజు వరకు కుడా ఇక్కడ ఎప్పుడు శవాలను కాలుస్తు ఉంటారు.

#### మానససరోవర్ ఘాట్

ఇక్కడ కైలాస పర్వతం నుండి భూగర్భ జలధార కలుస్తున్నది. ఇక్కడ స్నానం చేస్తే కైలాస పర్వతం చుట్టిన పుణ్యం లభిస్తున్నది.

#### నారద ఘాట్

ఇక్కడ నారదుడు లింగం స్థాపించాడు.

#### చౌతస్సిఘాట్

ఇక్కడే స్కంధ పురాణం ప్రకారం ఇక్కడ 64 యోగినిలు తపస్సు చేసారు. ఇది దత్తాత్రేయునికి ఇష్టమైన స్థలం, ఇక్కడ స్నానం చేస్తే పాపాలు తొలిగి 64 యోగినుల శక్తులు ప్రాప్తిస్తాయి అంటారు.

#### రానామహల్ ఘాట్

ఇక్కడే పూర్వం బ్రహ్మ దేవుడు సృష్టి కార్యంలో కలిగే విఘ్నాలను తొలగించమని వక్రతుండ వినాయకుణ్ణి తపస్సు చేసి ప్రసన్నం చేసుకున్నాడు.

#### అహిల్యా బాయి ఘాట్

ఈమె కారణం గానే మనం ఈ రోజు కాశీ విశ్వనాథుణ్ణి దర్శిచుకుంటున్నాము. కాశీ లోని గంగానది ప్రవాహంలో అనేక ఘాట్ల దగ్గర ఉద్భవించే తీర్థాలు కలిసి ఉంటాయి. పూర్వం కాశీలో దేవతలు, ఋషులు, రాజులు నిర్మించిన అనేక మందిరాలు, కట్టడాలు మధ్య విశ్వనాథుని మందిరం ఎంతో వైభవోపేతంగా వెలుగొందింది. కానీ మహమ్మదీయుల దండ యాత్ర కాశీని లక్ష్యంగా చేసుకొని దాడులు చేసి ధ్వంసం చేసిన్నారు. ఎంతో సుందరంగా ఉండే క్షేత్రాన్ని విధ్వంసం చేయగా మిగిలిన కాశీని ప్రస్తుతం మనం చూస్తున్నాం. కాశీలో విశ్వనాథ, బిందు మాధవతో పాటు ఎన్నో అనేక మందిరాలను కూల్చివేసి అదే స్థలంలో మసీదులు నిర్మించినారు. నేటికీ విశ్వనాథ మందిరంలో నంది మసీదు వైపు గల కూల్చ బడ్డ మందిరం వైపు చూస్తోంది. అక్కడే త్రిశూలంతో త్రవ్విన జ్ఞానవాపి తీర్థం బావి ఉంటుంది.

### మనస్సును పులకింపచేసే గంగా హారతి

పరమ పవిత్రమైన వారణాసి నగరంలో ఎటు చూసినా ఆధ్యాత్మికత వెల్లివిరిస్తుంది. ముఖ్యంగా ప్రతి రోజు సాయంత్రం వేళ గంగా నదికి నిర్వహించే హారతి యాత్రికులు, భక్తులకు కన్నుల పండుగల జరుగుతుంది. ప్రతి భక్తుడు చూడాల్సిన కార్యక్రమాలలో ఇది ఒకటి. ఈ హారతి ప్రతి రోజు సూర్యాస్తమయం తరువాత వేసవిలో 6.30 గంటలకు, శీతాకాలంలో 7.00 గంటలకు జరుగుతుంది. వారణాసిలోని అత్యంత పవిత్రమైన ఘాట్ లలో ఒకటైన దశశ్వమేధ్ ఘాట్ లో ఈ హారతి కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. హారతి ప్రారంభం గురించి హాజరైన వారికి తెలియజేయడానికి సాయంత్రం 7.00 గంటలకు ఒక ప్రకటన చేస్తారుహాజరైన భక్తులు హారతీ సన్నివేశాన్ని తిలకించేందుకు ఘాట్లు, పడవలు గంగా సేవా నిధి కార్యాలయం పరిసరాలలో కూర్చొని హారతి కార్యక్రమాన్ని తిలకించి పులకించిపోతారు.

**రవికుమార్ సంతోజు**
**బడంగ్ పేట్**

### నలుగురు అరుణాచల్ ప్రదేశ్ ఎమ్మెల్యేలు..
# బీజేపీలో చేరిక



ఇటానగర్: అరుణాచల్ ప్రదేశ్‌కు చెందిన నలుగురు ఎమ్మెల్యేలు పార్టీ మారారు. కాంగ్రెస్, నేషనలిస్ట్ పీపుల్స్ పార్టీ (ఎన్‌పీపీ)కు చెందిన ఇద్దరు ఎమ్మెల్యేలు బీజేపీలో చేరారు. (%ూతీబఱఖఎష్ముశ్రీ మీూాం జీశీఱఅ దీజూ%) రాష్ట్ర రాజధాని ఇటానగర్‌లో ఆదివారం జరిగిన ఒక కార్యక్రమంలో ముఖ్యమంత్రి పెమా ఖండూ సమక్షంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు నినాంగ్ ఎరింగ్, వాంగ్లిన్ లోవాండాంగ్‌తోపాటు ఎన్‌పీపీ శాసనసభ్యులు ముచ్చు మితి, గోకర్ బాసర్ బీజేపీలో చేరారు. అస్సాం మంత్రి, అరుణాచల్ బీజేపీ ఎన్నికల ఇన్‌ఛార్జ్ అశోక్ సింఘాల్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కాగా, నలుగురు ఎమ్మెల్యేల చేరికతో అరుణాచల్ ప్రదేశ్‌లో అధికారంలో ఉన్న బీజేపీకి అసెంబ్లీలో సంఖ్యా బలం పెరిగింది. మొత్తం 60 మంది సభ్యుల్లో ప్రస్తుతం బీజేపీకి 56 మంది శాసన సభ్యులున్నారు. కాంగ్రెస్‌కు ఇద్దరు ఎమ్మెల్యేలు ఉండగా, మరో ఇద్దరు స్వతంత్ర సభ్యులు. లోక్‌సభ ఎన్నికలతో పాటు అరుణాచల్ ప్రదేశ్ అసెంబ్లీకి ఎన్నికలు జరుగనున్నాయి. దీనికి ముందు కాంగ్రెస్, ఎన్‌పీపీకి చెందిన ఎమ్మెల్యేలు బీజేపీలో చేరడం ప్రాధాన్యత సంతరించుకున్నది.

## ఐదేళ్లలో 275 కస్టడీ రేప్ కేసులు..
## టాప్‌లో ఉత్తరప్రదేశ్



న్యూఢిల్లీ: గత ఐదేళ్లలో దేశ వ్యాప్తంగా 275 కస్టడీ రేప్ కేసులు నమోదయ్యాయి. జైలులో మహిళా ఖైదీలపై జరిగిన అత్యాచార కేసులకు సంబంధించి బీజేపీ పాలిత రాష్ట్రాలు అగ్రస్థానంలో ఉన్నాయి. టాప్‌లో ఉత్తరప్రదేశ్ ఉండగా, తర్వాత స్థానంలో మధ్యప్రదేశ్ ఉన్నది. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్‌సీఆర్బీ) డేటా ప్రకారం 2017 నుంచి 2022 వరకు మొత్తం 275 కస్టడీ రేప్ కేసులు నమోదయ్యాయి. అయితే గత కొన్నేళ్లుగా ఈ కేసుల సంఖ్య గణనీయంగా తగ్గుతున్నది. 2017లో 89 కేసులు, 2018లో 60, 2019లో 47, 2020లో 29, 2021లో 26, 2022లో 24 కేసులు నమోదయ్యాయి. కాగా, 2017 నుంచి మహిళలపై జరిగిన 275 కస్టోడియల్ రేప్ కేసుల్లో ఉత్తరప్రదేశ్‌లో అత్యధికంగా 92 కేసులు నమోదయ్యాయి. 43 కేసులతో మధ్యప్రదేశ్ రెండో స్థానంలో ఉంది. కస్టడీలో ఉన్న మహిళలపై అత్యాచారాలకు సంబంధించిన కేసుల్లో పోలీసు సిబ్బంది, పబ్లిక్ సర్వెంట్లు, సాయుధ దళాల సభ్యులు, జైళ్లు, రిమాండ్ హోమ్ సిబ్బంది, ఆసుపత్రి సిబ్బంది నిందితులుగా ఉన్నారు.

## గుండెపోటుతో కాంగ్రెస్ ఎమ్మెల్యే మృతి



కర్ణాటక కాంగ్రెస్ పార్టీలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. సురపుర నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్న ఆ పార్టీ ఎమ్మెల్యే రాజా వెంకటప్ప నాయక్ (67) మృతి చెందారు. ఆదివారం ఉదయం గుండెపోటుతో బెంగళూరులోని మణిపాల్ ఆసుపత్రిలో తుది శ్వాస విడిచారు. నెల రోజుల క్రితమే గిడ్డంగుల కార్పొరేషన్ అధ్యక్షుడిగా ఆయన బాధ్యతలు చేపట్టారు. ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేకు ఆయన సన్నిహితుడు. ఎమ్మెల్యే మృతిపట్ల కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధ రామయ్య విచారం వ్యక్తం చేశారు. 'నా చిరకాల రాజకీయ సహచరుడు రాజా వెంకటప్ప నాయక్ మరణ వార్త విని చాలా బాధపడ్డాను. మూడు రోజుల క్రితం ఆయనను కలిశా. ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నాను. పరోపకారి అయిన రాజా వెంకటప్ప నాయక్ మరణం వ్యక్తిగతంగా, రాష్ట్ర రాజకీయాలకు తీరని లోటు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా' అని సిద్ధ రామయ్య ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు.

## భద్రాద్రి రామయ్యను
## దర్శించుకున్న ఛత్తీస్‌గఢ్ సీఎం



: ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయ్ భద్రాద్రి రామయ్యను దర్శించుకున్నారు. ఇవాళ ఉదయం తన కుమారుడు, అనుచరులతో కలిసి భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయానికి వెళ్లిన ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్‌కు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. గోదావరి నదిలో పుణ్యస్నానం ఆచరించి, కాషాయ వస్త్రం కప్పుకుని ఆలయంలో లోపలికి వెళ్లిన విష్ణుదేవ్ సాయ్ సీతారామచంద్రస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఛత్తీస్‌గఢ్ సీఎంకు మంత్రోచ్ఛరణలతో ఆశీర్వచనాలు అందజేశారు. ఛత్తీస్‌గఢ్ సీఎం భద్రాచలంలోని సీతారామచంద్ర స్వామిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేసిన దృశ్యాలను కింది వీడియోలో మీరు కూడా వీక్షించవచ్చు.

### ఆన్‌లైన్ గేమ్స్‌కు బానిసై అప్పుల పాలైన వ్యక్తి..
# బీమా డబ్బు కోసం తల్లిని హత్య






లక్నో: ఒక వ్యక్తి ఆన్‌లైన్ గేమ్స్‌కు బానిసయ్యాడు. ఈ నేపథ్యంలో స్నేహితుల నుంచి అప్పు తీసుకున్నాడు. డబ్బులు తిరిగి ఇవ్వాలని ఒత్తిడి రావడంతో బంధువైన మహిళకు చెందిన నగలు చోరీ చేశాడు. వాటిని అమ్మి ఆ డబ్బుతో తల్లిదండ్రుల పేరు మీద ఇన్సురెన్స్ పాలసీలు కొన్నాడు. బీమా డబ్బుతో అప్పులు తీర్చేందుకు తల్లిని హత్య చేశాడు. ఉత్తరప్రదేశ్‌లోని ఫతేపూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. హిమాన్షు అనే వ్యక్తి జూపీ అనే యాప్‌లో ఆన్‌లైన్ గేమింగ్‌కు బానిసయ్యాడు. పదేపదే నష్టపోవడంతో అప్పులు చేశాడు. వాటిని చెల్లించేందుకు స్నేహితుల నుంచి రూ.4 లక్షలు తీసుకున్నాడు.కాగా, డబ్బు తిరిగి ఇవ్వాలని హిమాన్షుకు స్నేహితుల నుంచి ఒత్తిడి పెరిగింది. దీంతో గత ఏడాది డిసెంబర్‌లో మేనత్త నగలు చోరీ చేశాడు. ఆ డబ్బుతో తల్లిదండ్రుల పేరు మీద రూ.50 లక్షల చొప్పున ఇన్సూరెన్స్ పాలసీలు కొన్నాడు. బీమా డబ్బుతో అప్పులు తీర్చాలని భావించాడు. తండ్రి రోషన్ సింగ్ ఇటీవల చిత్రకూట్‌లోని హనుమాన్ ఆలయాన్ని సందర్శించడానికి వెళ్లాడు. ఈ సందర్భంగా 50 ఏళ్ల తల్లి ప్రతిభను కుమారుడు హిమాన్షు హత్య చేశాడు. శవాన్ని మూటకట్టి ట్రాక్టర్‌లో తీసుకెళ్లాడు. తల్లి మృతదేహాన్ని యమునా నదిలో పడేశాడు. మరోవైపు ఇంటికి తిరిగి వచ్చిన రోషన్ సింగ్, తన భార్య, కుమారుడు కనిపించకపోవడంతో స్థానికులు, బంధువులను ఆరా తీశాడు. హిమాన్షు ట్రాక్టర్‌తో నది తీరంలో కనిపించినట్లు స్థానికులు తెలిపారు. ఈ నెల 21న పోలీసులను అలెర్ట్ చేయడంతో అతడ్ని అరెస్ట్ చేశారు. హిమాన్షును ప్రశ్నించగా తల్లిని హత్య చేసి మృతదేహాన్ని నదిలో పడేసినట్లు చెప్పాడు. దీంతో గాలించి మృతదేహాన్ని బయటకు తీశారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అమెరికా నౌకపై మిస్సైళ్లతో దాడి..
## మరోసారి రెచ్చిపోయిన హౌతీ రెబల్స్



ఎర్ర సముద్రం లో వాణిజ్య నౌకలపై దాడులు ఆగడం లేదు. యెమెన్ లోని హౌతీ తిరుగుబాటుదారులు నానాటికీ రెచ్చిపోతున్నారు. ఎర్రసముద్రం మీదుగా రాకపోకలు సాగిస్తున్న వాణిజ్య నౌకలే లక్ష్యంగా దాడులకు తెగబడుతున్నారు. తాజాగా మరోసారి దాడికి పాల్పడ్డారు. గల్ఫ్ ఆఫ్ ఎడెన్ లో అమెరికా జెండాతో వెళ్తున్న ఆయిల్ ట్యాంకర్ నౌక ఎంవీ టార్మ్ థార్‌పై మిస్సైళ్లతో దాడి చేశారు. ఈ దాడి ఘటనలో ట్యాంకర్ నౌకకు కానీ, సిబ్బందికి గానీ ఎలాంటి నష్టం జరగలేదు.

## తిరుమలలో పెరిగిన భక్తుల రద్దీ..
## కంపార్టుమెంటన్నీ ఫుల్




తిరుమల : తిరుమలలో భక్తుల రద్దీ పెరిగింది. వారాంతపు సెలవుదినం కావడంతో ఆదివారం తిరుమల కు భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. కొండపై ఉన్న 31 కంపార్టుమెంట్లు నిండిపోయి మంగళం బావి కాటేజ్ వరకు భక్తులు క్యూలైన్లో నిలబడి ఉన్నారు. టోకెన్లు లేని భక్తులకు 18 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 72,175 మంది భక్తులు దర్శించుకోగా 29,543 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీ ఆదాయం రూ. 3.74 కోట్లు వచ్చిందని తెలిపారు.

## తెలంగాణ మీడియా అకాడమీ
## చైర్మన్‌గా కే శ్రీనివాస్‌రెడ్డి

రాష్ట్రంలో నూతన సర్కారు ఏర్పాటైన తర్వాత పలు నామినేటెడ్ పోస్టుల్లో ఉన్న వారిని తొలగించింది. కొంతమంది తమకు తాముగానే రాజీనామాలు చేశారు. ఇప్పుడు ఖాళీ అయిన ఆ నామినేటెడ్ పోస్టులను రేవంత్‌రెడ్డి సర్కారు భర్తీ చేస్తున్నది. తాజాగా తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్‌ను ప్రభుత్వం నియమించింది. సీనియర్ జర్నలిస్ట్ కే శ్రీనివాస్ రెడ్డికి ఈ అవకాశం కల్పించింది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. జీవో వెలువడిని తేదీ నుంచి రెండేళ్లపాటు ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు.

# ఏపీలో ప్రశాంతంగా
# ముగిసిన గ్రూప్-2 పరీక్షలు



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో ఆదివారం నిర్వహించిన గ్రూప్-2 ప్రిలిమ్స్ పరీక్ష ప్రశాంతంగా ముగిసాయి. రాష్ట్రవ్యాప్తంగా 1,327 కేంద్రాల్లో పరీక్షలను సీసీ కెమెరాల బందోబస్తు మధ్య నిర్వహించారు. ఏపీపీఎస్‌సీ చైర్మన్ గౌతం సవాంగ్ పరీక్షల తీరును ఎప్పటికప్పుడూ అడిగి తెలుసుకున్నారు.రాష్ట్రవ్యాప్తంగా 4.63 లక్షల మంది పరీక్షలు రాశారని ఆయన వెల్లడించారు. ఎక్కడా మాల్ ప్రాక్టీస్ జరుగలేదు. చిత్తూరు జిల్లాలో ఫేక్ అడ్మిట్ కార్డుతో వచ్చిన వ్యక్తిని పట్టుకున్నాం.

నకిలీ హాల్ టికెట్ తయారుచేసిన వ్యవహారంపై దర్యాప్తు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. జూన్ లేదా జులైలలో గ్రూప్-2 ప్రిలిమినరీ పరీక్ష ఫలితాలను ప్రకటిస్తామని ఆయన తెలిపారు. మార్చి 17న గ్రూప్-1 పరీక్ష ఉంటుందని, పరీక్షల వాయిదా వదంతులు నమ్మకుండా అభ్యర్థులు పరీక్షకు సిద్ధం కావాలని సూచించారు.ఆదివారం ఉదయం 10.30కు ప్రారంభైన పరీక్షలు మధ్యాహ్నం ఒంటి గంట వరకు పరీక్ష జరిగింది. 24,142 మంది ఇన్విజిలేటర్లు, 850 మంది ఇతర సిబ్బంది విధుల్లో పాల్గొన్నారు. కేంద్రాల వద్ద 3,971 మంది పోలీసులను, ప్రశ్నపత్రాలు, జవాబుపత్రాల తరలింపు కోసం అదనంగా మరో 900 మంది పోలీసులను నియమించారు.

### ఏపీలో జనసేన పరిస్థితి ఇంత హీనంగా ఉందా?
## పవన్‌కు హరిరామజోగయ్య లేఖ



అమరావతి : ఏపీలో జరుగబోయే ఎన్నికల్లో టీడీపీ, జనసేనల మధ్య కుదిరిన పొత్తుల ఒప్పందంపై మాజీ మంత్రి హరిరామజోగయ్య పవన్‌కల్యాణ్ కు ఘాటుగా లేఖ రాశారు. టీడీపీ పొత్తులో భాగంగా జనసేనకు 24 ఎమ్మెల్యే, 3 ఎంపీ స్థానాలను చంద్రబాబు కేటాయించారు. ఇంత తక్కువ సీట్ల పంపకంపై ఆయన స్పందిస్తూ ఏపీలో జనసేన పరిస్థితి ఇంత హీనంగా ఉందా అంటూ అనుమానం వ్యక్తం చేశారు. ఇది పొత్తు ధర్మం అనిపించుకుంటుందా. ఏ ప్రాతిపదికన పంపకాలు జరిగాయంటూ లేఖలో ప్రశ్నించారు. ' జనసేన సైనికులకు కావలసింది ఎమ్మెల్యేసీట్లు కాదు. చెరో రెండేళ్లు సీఎం.. సగం మంత్రి పదవులు పంచుకోవాలని ఆయన మొదటి నుంచి సూచిస్తున్నారు. ఒకరు ఇవ్వడం మరోకరు దేహీ అనడం పొత్తు ధర్మం అనిపించుకుంటుందా అంటూ నిలదీసారు. జనసేన కు 24 సీట్లకు మించి నెగ్గగలిగే స్తోమత లేదా అంటూ మండి పడ్డారు. ఈ పంపకం కూడా రాష్ట్ర ప్రయోజనాల కోసమేనని పవన్ చెప్పగలరా అంటూ ప్రశ్నించారు. అన్నికులాల జనాభా ప్రాతిపధికన జరిగాయా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. జనసైనికులు సంతృప్తి చెందే విధంగా సీట్లు పంపకం ఉందా చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత సంక్షోభానికి ఒకటే మాత్ర అని జోగయ్య పేర్కొన్నారు. చంద్రబాబు, పవన్ చెరో రెండున్నారేళ్లు సీఎం పదవి.. రెండు పార్టీల నుంచి మంత్రి పదవుల పైన సమాన వాటా ఉండాలని సూచించారు.

## భారీ డ్రగ్స్ రాకెట్ గుట్టురట్టు..
## పరారీలో సినీ నిర్మాత



దేశంలో భారీ డ్రగ్స్ రాకెట్ గుట్టురట్టయ్యింది. ఢిల్లీ పోలీసులు , ఎన్‌సీబీ అధికారులు సంయుక్త ఆపరేషన్ చేపట్టి అంతర్జాతీయ డ్రగ్ నెట్‌వర్క్‌ను చేధించారు. ఈ దందాలో తమిళనాడుకు చెందిన ఓ సినీ నిర్మాత కీలక సూత్రధారిగా ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ప్రస్తుతం అతడు పరారీలో ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ డ్రగ్ నెట్‌వర్క్ భారతదేశం, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, మలేషియాలకు విస్తరించినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఆపరేషన్‌లో ముగ్గురు వ్యక్తుల్ని ఢిల్లీలో అరెస్ట్ చేసినట్లు పేర్కొన్నారు. వారి నుంచి 50 కిలోల సూడోఎఫెడ్రిన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. హెల్త్ మిక్స్ పౌడర్, ఎండు కొబ్బరి వంటి ఆహార పదార్థాల ముసుగులో కొన్ని సరకుల ద్వారా దీనిని అక్రమంగా రవాణా చేస్తున్నట్లు గుర్తించారు. గత 3 ఏళ్లలో వీరు మొత్తం 45 సరకులు పంపారని, అందులో సుమారు 3,500 కిలోల సూడోఎఫెడ్రిన్ ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. దాని విలువ అంతర్జాతీయ మార్కెట్‌లో రూ.2000 కోట్లకు పైగా ఉంటుందని చెప్పారు. అంతేకాదు మొత్తం నెట్‌వర్క్‌ను చేధించడానికి ఆయా దేశాల్లో ఉన్న నిందితులను కూడా అరెస్టు చేయడానికి న్యూజిలాండ్, ఆస్ట్రేలియా అధికారులను సంప్రదించినట్లు పోలీసులు వెల్లడించారు.కాగా, సూడోపెడ్రిన్ ను మెథాంఫేటమిన్ తయారు చేయడానికి ఉపయోగిస్తారు. ఇది ప్రపంచవ్యాప్తంగా అత్యంత డిమాండ్ ఉన్న ఔషధం. దీనిని ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లలో కిలో రూ.1.5 కోట్లకు విక్రయిస్తున్నారు.

# ఆటలు

## హెల్మెట్ లేకుండా షార్ట్‌లో ఫీల్డింగ్ చేస్తున్న సర్ఫరాజ్ పై రోహిత్ శర్మ వ్యాఖ్యలు...



రాంచీలో టీమిండియా, ఇంగ్లండ్ మధ్య టెస్టు మ్యాచ్ సందర్భంగా మైదానంలో ఆసక్తికర సంఘటన జరిగింది. ఇంగ్లండ్ బ్యాటింగ్ చేస్తున్న సమయంలో సర్ఫరాజ్ ఖాన్ షార్ట్ లో ఫీల్డింగ్ చేస్తున్నాడు. అయితే, ఇంగ్లండ్ బ్యాట్స్ మన్ కు సమీపంలో ఫీల్డింగ్ చేస్తున్న సర్ఫరాజ్ హెల్మెట్ పెట్టుకోకపోవడాన్ని కెప్టెన్ రోహిత్ శర్మ గమనించాడు. వెంటనే, బౌలింగ్ ఆపేయమని చెప్పాడు. సర్ఫరాజ్ ను ఉద్దేశించి "తమ్ముడూ... హీరో అవ్వాలనుకోవద్దమ్మా... హెల్మెట్ పెట్టుకో" అంటూ తనదైన శైలిలో చెప్పాడు. దాంతో సర్ఫరాజ్ డ్రెస్సింగ్ రూం నుంచి వెంటనే హెల్మెట్ తెప్పించుకుని పెట్టుకున్నాడు. దీనికి సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. కాగా, రోహిత్ శర్మ వ్యాఖ్యలకు సర్ఫరాజ్ కొంచెం చిన్నబుచ్చుకున్నట్టు అతడి ముఖం చూస్తే అర్థమవుతుంది.

## ఆసియాకప్ ఆర్చరీలో భారత్ తీన్‌మార్..



బాగ్దాద్: ఆసియాకప్ ఆర్చరీలో భారత విలువిద్యాకారులు సత్తాచాటుతున్నారు. లెగ్-1లో భాగంగా జరుగుతున్న పోటీల్లో శనివారం మన ఆర్చర్లు మూడు స్వర్ణాలు సహా నాలుగు పతకాలు ఖాతాలో వేసుకున్నారు. వ్యక్తిగత విభాగాల్లో మరో 10 పతకాలను ఖాయం చేసుకున్నారు. పురుషుల, మహిళల, మిక్స్‌డ్ కాంపౌండ్ టీమ్ విభాగాల్లో భారత్‌కు పసిడి పతకాలు దక్కాయి. మూడు విభాగాల్లోనూ ఇరాన్‌తోనే జరిగిన ఫైనల్స్‌లో మనవాళ్లు అదరగొట్టారు.

## రోహిత్ ఖాతాలో మరో ఘనత




టీమిండియా సారథి రోహిత్ శర్మ టెస్టులలో మరో రెండు రికార్డులను తన ఖాతాలో వేసుకున్నాడు. ఇంగ్లండ్‌తో రాంచీ వేదికగా జరుగుతున్న టెస్టు సిరీస్‌లో భాగంగా నాలుగో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన హిట్‌మ్యాన్.. 27 బంతుల్లోనే 24 పరుగులు పూర్తిచేసి నాటౌట్‌గా నిలిచాడు. తద్వారా టెస్టులలో అతడు 4 వేల పరుగుల మైలురాయిని చేరాడు. అంతేగాక అంతడు ఇంగ్లండ్‌పై వెయ్యి పరుగులను పూర్తిచేసుకున్నాడు. టెస్టులలో నాలుగు వేల పరుగులు పూర్తిచేసుకున్న రోహిత్.. వన్డేలలో 10 వేల పరుగుల (10,709) మైలురాయిని దాటగా టీ20లలో విరాట్ కోహ్లీ తర్వాత రెండో అత్యధిక పరుగులు (3,974) చేసిన ఆటగాడిగా ఉన్నాడు. కాగా భారత్‌లో టెస్టులలో నాలుగు వేల పరుగులు పూర్తిచేసిన 17వ బ్యాటర్‌గా రోహిత్ నిలిచాడు.

ఈ జాబితాలో తొలి మూడు స్థానాల్లో సచిన్ (15,921), ద్రావిడ్ (13,265), సునీల్ గవాస్కర్ (10,122) ఉన్నారు. కోహ్లీ నాలుగో స్థానంలో (8,848) ఉన్నాడు. అయిఇతే యాక్టివ్ ప్లేయర్లలో మాత్రం కోహ్లీ, పుజారా (7,195), రహానే (5,077) తర్వాత రోహిత్ ఉన్నాడు.

## ఫీల్డింగ్ చేస్తుండగా గాయం.. పాకిస్థాన్ సూపర్ లీగ్‌కు దూరమైన స్టార్ పేసర్




పొట్టి ప్రపంచకప్ ముందు పాకిస్థాన్ జట్టుకు ఊహించిన షాక్. ఆ జట్టు స్టార్ పేసర్ హ్యారిస్ రవుఫ్ మరోసారి గాయపడ్డాడు. దాంతో, స్వదేశంలో జరుగుతున్న పాకిస్థాన్ ప్రీమియర్ లీగ్(%ూూ% 2024) సీజన్‌కు పూర్తిగా దూరమయ్యాడు. లాహోర్ క్యాలండర్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న రవుఫ్.. ఫిబ్రవరి 23న కరాచీ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఫీల్డింగ్ చేస్తూ గాయపడ్డాడు.స్కానింగ్ అనంతరం అతడి భుజం ఎముక కొంచెం పక్కకు జరిగినట్టు వైద్యులు గుర్తించారు. ఈ స్పీడ్‌స్టర్ కోలుకునేందుకు 6 వారాలు పడుతుందని చెప్పారు. 'కరాచీ కింగ్స్‌తో మ్యాచ్ అనంతరం రవుఫ్‌కి ఎంఆర్ఐ పరీక్షలు చేయించాం. అతడి భుజం ఎముక పక్కకు జరిగినట్టు వైద్యులు తెలపారు. దాంతో, అతడు పీఎస్ఎల్ 2024 సిజన్‌కు దూరం కానున్నాడు' అని లాహోర్ మేనేజ్‌మెంట్ ఓ ప్రకటన విడుదల చేసింది.మరో నాలుగు నెలల్లో టీ 20 వరల్డ్ కప్ ఉన్నందున ఆలోపు రవుఫ్ ఫిట్‌నెస్ సాధిస్తాడా? లేదా? అని పాక్ జట్టు కలవరపడుతోంది. ప్రధాన పేసర్ అయిన రఫువ్ దూరం కావడం షాహిద్ ఆఫ్రిది సారథ్యంలోని లాహోర్‌కు గట్టి షాక్ తగిలినట్టైంది. ఈ సీజన్‌లో నిరాశపరిచిన రవుఫ్ నాలుగు మ్యాచుల్లో 9.42 ఎకానమీతో రెండే వికెట్లు పడగొట్టాడు. ఈ మధ్య హ్యారిస్ రవుఫ్ తరచూ వార్తల్లో నిలుస్తున్నాడు. నిరుడు బిగ్‌బాష్ లీగ్‌లో ఆడడం కోసం ఆస్ట్రేలియాతో టెస్టు సిరీస్ నుంచి వైదొలిగాడు. దాంతో, ఆగ్రహించిన పాక్ క్రికెట్ బోర్డు అతడు సెంట్రల్ కాంట్రాక్ట్‌ను రద్దు చేసింది.

## భారత్‌లో కొత్త మోసం.. జొమాటోపై చాహర్ సంచలన ఆరోపణలు




భారత్‌లో ప్రముఖ ఫుడ్ డెలివరీ యాప్ జొమాటోపై టీమిండియా క్రికెటర్, ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ తరఫున ఆడే దీపక్ చాహర్ తీవ్ర ఆరోపణలు చేశాడు. భారత్‌లో కొత్త రకం మోసానికి జొమాటో తెరలేపిందని ఆరోపించాడు. తాను ఫుడ్ కోసం ఆర్డర్ చేసి అది రాకపోయినా యాప్‌లో మాత్రం డెలివరీ అయినట్టు చూపిస్తున్నదని, కస్టమర్ సర్వీస్ సెంటర్‌కు కాల్ చేసినా వాళ్ల నుంచి అదే అబద్ధం వచ్చిందని ట్విటర్ (ఎక్స్) వేదికగా తెలిపాడు. తన మాదిరిగానే ఇతరులు కూడా ఇలాంటి ఇబ్బందులు ఎదురైతే వాటిని తనకు చెప్పాలంటూ ట్విటర్ యూజర్స్‌ను కోరాడు. దీపక్ చేసిన ట్వీట్ నెట్టింట వైరల్ అవుతోంది. చాహర్ స్పందిస్తూ 'భారత్‌లో కొత్త మోసం..! జొమాటో యాప్ నుంచి ఫుడ్ ఆర్డర్ చేశాను. యాప్‌లోనేమో అది డెలివరీ అయినట్టు చూపిస్తోంది. కానీ నేనైతే ఇంతవరకూ రిసీవ్ చేసుకోలేదు. కస్టమర్ సర్వీస్ సెంటర్‌కు కాల్ చేస్తే వాళ్లు కూడా నేను రిసీవ్ చేసుకున్నానని అబద్ధం చెబుతున్నారు. నాలాగే చాలా మంది ఇలాంటి సమస్యలు ఎదుర్కుంటున్నారు. జొమాటోను ట్యాగ్ చేసి మీ స్టోరీని షేర్ చేసుకోండి' అని ట్వీట్‌లో పేర్కొన్నాడు.

## ఫిలిఫ్స్ పోరాటం వృథా.. పొట్టి సిరీస్‌లో న్యూజిలాండ్ వైట్‌వాష్




వరల్డ్ చాంపియన్ ఆస్ట్రేలియా పొట్టి సిరీస్‌లో న్యూజిలాండ్‌ను వైట్‌వాష్ చేసింది. ఇప్పటికే రెండు విజయాలతో పొట్టి సిరీస్ కైవసం చేసుకున్న ఆసీస్ నామమాత్రమైన మూడో మ్యాచ్‌లోనూ గెలిచింది. డక్‌వర్త్ లూయిస్ ప్రకారం 10 ఓవర్లకు కుదించిన మ్యాచ్‌లో 27 పరుగుల తేడాతో బ్యాక్‌క్యాప్స్‌ను ఓడించింది. మిచెల్ మార్ష్ సేన నిశించిన 119 పరుగుల ఛేదనలో కివీస్ 98 పరుగులకే పరిమితమైంది. తొలుత బ్యాటింగ్ చేసిన కంగారు జట్టు 4 వికెట్ల నష్టానికి 118 రన్స్ కొట్టింది. ఓపెనర్ ట్రావిస్ హెడ్(33), మాథ్యూ షార్ట్(27), గ్లెన్ మాక్స్‌వెల్(20) పరుగులతో రాణించారు. అనంతరం స్వల్ప ఛేదనలో న్యూజిలాండ్ ఓపెనర్లు ఫిన్ అలెన్(13), విల్ యంగ్(14) లు శుభారంభమిచ్చారు. ఆ తర్వాత వచ్చిన గ్లెన్ ఫిలిఫ్స్(40 నాటౌట్), మార్క్ చాప్‌మన్(12 నాటౌట్) ధనాధన్ ఆడినా ఫలితం లేకపోయింది. జంపా, షార్ట్, జాన్సన్‌లు తలా ఒక వికెట్ తీయడంతో నిర్ణీత ఓవర్లలో బ్లాక్‌క్యాప్స్ 93 రన్స్ మాత్రమే చేసింది. దాంతో, మార్ష్ సేన 3-0తో పొట్టి సిరీస్‌ను చేజిక్కించుకుంది. మాథ్యూ షార్ట్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికవ్వగా.. మిచెల్ మార్ష్ ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు అందుకున్నాడు.

# బిజినెస్

## టాప్ 8 సంస్థల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.1.1 లక్షల కోట్లు లబ్ధి..




గతవారం ట్రేడింగ్ ముగిసిన తర్వాత బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల్లో టాప్-10 సంస్థల్లో ఎనిమిది సంస్థల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.1,10,106.83 కోట్లు పెరిగింది. వాటిలో రిలయన్స్ ఇండస్ట్రీస్ భారీగా లబ్ధి పొందింది. గతవారం బీఎస్ఈ-30 ఇండెక్స్ సెన్సెక్స్ 716.16 పాయింట్లు (0.97 శాతం) పెరిగింది. రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐసీఐసీఐ బ్యాంక్, భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ), ఐటీసీ, హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్) భారీగా లబ్ధి పొందాయి. మరోవైపు టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, ఇన్ఫోసిస్ సంయుక్తంగా రూ.38,477.49 కోట్ల మార్కెట్ క్యాపిటలైజేషన్ కోల్పోయాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎం-క్యాప్ రూ.43,976.96 కోట్లు పుంజుకుని రూ.20,20,470.88 లక్షల కోట్లకు చేరుకున్నది. శుక్రవారం రిలయన్స్ షేర్ తాజా 52 వారాల గరిష్ట స్థాయి రూ.2,996.15లకు దూసుకెళ్లింది. ఐసీఐసీఐ బ్యాంక్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.27,012.47 కోట్లు పుంజుకుని రూ.7,44,808.72 కోట్లకు చేరుకుంది. భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) రూ.7,235.62 కోట్లు పెరిగి రూ. 6,74,655.88 లక్షల కోట్లకు పెరిగింది. ఐటీసీ ఎం-క్యాప్ రూ. 8,548.19 కోట్లు పెరిగి రూ.5,13,640.37 కోట్ల వద్ద స్థిర పడింది. హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్) మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.4,534.71 కోట్లు పెరిగి రూ.5,62,574.38 కోట్ల వద్ద ముగిసింది. భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ) మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.4,149.94 కోట్లు పెరిగి రూ. 6,77,735.03 కోట్లకు చేరుకున్నది. తద్వారా ఐటీ దిగ్గజం ఇన్ఫోసిస్ స్థానాన్ని ఎస్బీఐ అధిగమించింది. దీంతో దేశంలోనే టాప్-5 కంపెనీల్లో ఒకటిగా ఉందని బీఎస్ఈ తెలిపింది. ఇక భారతీ ఎయిర్ టెల్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.3,855.73 కోట్లు పెరిగి, రూ.6,34,196.63 కోట్ల వద్ద స్థిర పడింది. హెచ్డీఎఫ్సీ బ్యాంక్ ఎం-క్యాప్ రూ.793.21 కోట్లు పెరిగాయి. మరోవైపు, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 27,949.73 కోట్లు తగ్గి రూ.14,66,030.97 కోట్లవద్ద నిలిచింది. ఇన్ఫీ ఎం-క్యాప్ రూ.10,527.76 కోట్లు తగ్గి రూ. 6,96,045.32 కోట్లు కోల్పోయింది. గతవారం ట్రేడింగ్ ముగిసిన తర్వాత టాప్-10 సంస్థల్లో రిలయన్స్ మొదటి స్థానంలో కొనసాగగా, తర్వాతీ స్థానాల్లో టీసీఎస్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంకు, ఇన్ఫోసిస్, ఎస్బీఐ, ఎల్ఐసీ, భారతీ ఎయిర్ టెల్, హిందూస్థాన్ యూనీ లివర్, ఐటీసీ నిలుస్తాయి.

## ఉబర్‌తో కలిసి పనిచేస్తాం: అదానీ



న్యూఢిల్లీ: గౌతమ్ అదానీ.. శనివారం ఉబర్ సీఈవో దారా ఖోస్రోవ్‌షాహితో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. భారత పర్యటనలో ఉన్న ఆయనను అదానీ కలుసుకోవడం ప్రాధాన్యం సంతరించుకున్నది. దీంతో భవిష్యత్తులో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నట్టు సంకేతాలిచ్చారు. 'భారత్‌లో ఉబర్ విస్తరణకోసం ఆయన తీసుకుంటున్న చర్యలు స్ఫూర్తిదాయకం. ప్రత్యేకంగా దేశీయ డ్రైవర్ల గౌరవాన్ని పెంచడం ఆయన నిబద్ధతకు నిదర్శనం. భవిష్యత్తులో ఆయ నతో పనిచేయడానికి ఆసక్తిగా ఉన్నాను' అని గౌతమ్ అదానీ తన ఎక్స్‌లో పోస్ట్‌చేశారు. రేవుల నుంచి ఎనర్జీ వరకు సేవలు అందిస్తున్న అదానీతో సమావేశం కావడం చాలా సంతోషంగా ఉన్నదని, ముఖ్యంగా మొబిలిటీ సేవలు అందించడానికి తీసుకుంటున్న చర్యలను దారా అభినందించారు. అయితే దారాతో ఉన్న ఫొటోను పోస్ట్ చేసిన అదానీ.. ఎక్కడ కలిసిన విషయాన్ని మాత్రం వెల్లడించలేదు. ఈ వారం మొదట్లో భారత పర్యటనకు వచ్చిన దారా.. ఒపెన్ నెట్‌వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్(ఓఎన్‌డీసీ)తో ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. కాగా, వచ్చే పదేండ్లకాలంలో అదానీ గ్రూపు 100 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టబోతున్నట్టు ప్రకటించింది.

## ఎఫ్‌డీలపై వడ్డీలను పెంచిన హెచ్‌డీఎఫ్‌సీ, ఐసీఐసీఐ.. ఎంతంటే?




**న్యూఢిల్లీ :** ప్రైవేట్ రంగ బ్యాంకింగ్ దిగ్గజాలు డిపాజిట్‌దారులకు శుభవార్తను అందించాయి. డిపాజిట్లపై వడ్డీరేట్లను అర శాతం వరకు పెంచుతున్నట్లు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్‌లు ప్రకటించాయి. రూ.2 కోట్ల లోపు టర్మ్ డిపాజిట్లపై సీనియర్ సిటిజన్లకు 7.75 శాతం వడ్డీని ఆఫర్ చేస్తున్న ఐసీఐసీఐ బ్యాంక్..సాదారణ డిపాజిట్లకు 7.2 శాతం వరకు చెల్లిస్తున్నది. ఏడాది కాలపరిమితి కలిగిన డిపాజిట్లపై వడ్డీని 6 శాతం నుంచి 6.50 శాతానికి పెంచిన బ్యాంక్, రెండేండ్ల నుంచి ఐదేండ్లలోపు డిపాజిట్లపై 7 శాతం నుంచి 7.50 శాతానికి సవరించింది. అలాగే ఐదేండ్ల నుంచి పదేండ్ల డిపాజిట్లపై రేటుని 6.90 శాతం నుంచి 7.50 శాతానికి పెంచింది. మరోవైపు, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ తన డిపాజిట్లపై రేట్లను పావు శాతం సవరించింది. ఏడు రోజుల నుంచి 10 ఏండ్ల లోపు డిపాజిట్లపై వడ్డీరేట 3.5 శాతం నుంచి 7.75 శాతం లోపు చెల్లించనున్నది.

ప్రజాప్రశ్న
హైదరాబాద్, సోమవారం 26, ఫిబ్రవరి 2024

# ఆరు ఎంపీ స్థానాలకు బీజేపీ అభ్యర్థులు ఖరారు

ఖరారులు చేసింది. ఇదిలా ఉంటే మిగతా 11 స్థానాలకు కూడా గెలుపు గుర్రాలనే ప్రకటించాలని బీజేపీ కసరత్తు చేస్తోంది. ఈ మేరకు ఒక్కో స్థానానికి పరిశీలనలో ఉన్న ఇద్దరు నేతల పేర్లతో మరో జాబితా కూడా సిద్ధం చేసినట్టు తెలుస్తోంది. ఈ క్రమంలోనే మహబూబ్‌నగర్ స్థానం నుంచి డీకే అరుణ్, జితేందర్ రెడ్డి, మల్కాజిగిరి నుంచి ఈటల రాజేందర్, మురళీధర్ రావుతో పాటు ప్రైవేట్ విద్యా సంస్థల అధిపతి మల్క కొమురయ్య పేరును కూడా పార్టీ నాయకత్వం పరిశీలిస్తున్నట్టు సమాచారం. వీళ్లతో పాటు అసెంబ్లీ ఎన్నికల్లో దుబ్బాక నుంచి పోటీచేసి ఓడిపోయిన రఘునందనరావుకు కూడా మెదక్ ఎంపీ టికెట్ ఇస్తారని ప్రచారం జరుగుతోంది. అయితే ఆదిలాబాద్ నుంచి సిట్టింగ్ ఎంపీ సోయం బాపురావుకు టికెట్ ఇవ్వకపోవటంపై సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. మరి ఆ స్థానంలో కొత్త అభ్యర్థికి సీటు ఇస్తారా లేదా సోయం బాపురావుకే ఇంకో అవకాశం ఇస్తారా అన్నది తెలియాల్సి ఉంది.

# ముంచుకొస్తున్న లోక్‌సభ ఎన్నికలు

పొత్తు ఉంటుందని ఎవరైనా అంటే చెప్పులతో కొట్టండని చెప్పారు. అక్కడితో ఆగకుండా సభలో పాల్గొన్న కార్తకర్తలు, ప్రజలు చెప్పులు ఎత్తి చూపించాలని పిలుపునిచ్చారు. ఇలాంటి పొత్తుల ప్రచారం జరగడం వల్ల బీజేపీ, బీఆరెస్ ఒక్కటేననే బలమైన ప్రచారం జరుగుతోందని దాని వల్ల తీవ్రంగా నష్టపోతున్నామని బండి సంజయ్ భావిస్తున్నారు. దాని నుంచి నుంచి బయటపడటానికి ఇప్పుడు కాషాయ రాష్ట్ర నాయకులు ప్రయత్నిస్తూంటే తాజాగా పొత్తుల అంశం ప్రచారంలోకి వచ్చింది. అయితే కేసీఆర్ కుమార్తె, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో సీబీఐ నోటీసులు ఇవ్వడంతో బీజేపీకి మరింత బలం చేకూరుతోంది. ఒక వేళ కవిత అరెస్ట్ అయితే పొత్తులు అనే మాట ఉండకపోవచ్చని అంటున్నారు.

### బీఆర్ఎస్ తరపున పోటీకి అభ్యర్థుల కొరత

బీఆర్ఎస్ తరపున పోటీ చేసే అభ్యర్థులపైనా స్పష్టత లేదు. చేవెళ్ల పార్లమెంటు స్థానం నుంచి ప్రస్తుత ఎంపీ రంజిత్ రెడ్డి పోటీలో ఉంటారని కేటీఆర్ ప్రకటించారు. ఆయన కూడా కాంగ్రెస్ నుంచి పోటీ చేసేందుకు ప్రయత్నించగా, ఆ పార్టీ పెద్దలు నిరాకరించారు. ఈ విషయాన్ని మాజీ మంత్రి మల్లారెడ్డి కూడా నేరుగానేచెప్పారు. అయినా బీఆరెస్ కూడా రంజిత్ రెడ్డి మినహా మరొకరిని ప్రకటించడం లేదు. మిగతా స్థానాల్లో పోటీ చేసేందుకు ఒకరిద్దరు మినహా ఎవరూ ముందుకు రావడం లేదు. పార్టీ నాయకత్వం ఫండ్ ఇస్తే తప్ప పోటీ చేయలేమని నిరాసక్తతను వ్యక్తం చేస్తున్నారు. ఖర్చు చేసినా గెలుస్తామన్న ధీమా కూడా లేకపోవడం ఒక కారణంగా చెబుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోవడం కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారంటీలు అమలు చేస్తూ ప్రజల్లోకి వెళ్తూండటంతో అంత త్వరగా ప్రజలు బీఆర్ఎస్ వైపు మళ్లుతారని అనుకోవడం లేదు. అందుకే పార్టీ నేతలు పెద్దగా ఆసక్తి చూపించడం లేదు. నోటిఫికేషన్ వచ్చిన తర్వాతనే అభ్యర్థులను ఖరారు చేసే అవకాశం ఉంది. బలమైన అభ్యర్థుల్ని నిలబెట్టకపోతే ముందే రేసు నుంచి వైదొలిగినట్లు అవుతుంది పరిస్థితి.

### బీఆర్ఎస్‌కు గడ్డు కాలం

ప్రస్తుతం బీఆర్ఎస్‌కు సానుకూల వాతావరణం కనిపించడం లేదు. పోటీ చేసి ఒకటి, రెండు స్థానాలకు పరిమితమైతే ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతాయి. బీజేపీతో పొత్తులు పెట్టుకుంటే తాత్కలికంగా అయినా చాలా సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అనుకుంటున్నారు. కానీ ఢిల్లీ నేతలు ఏ అభిప్రాయం వ్యక్తం చేయకపోయినా బీజేపీ రాష్ట్ర నాయకత్వంలో ఇద్దరు ముగ్గురు మినహా అందరూ బీఆరెస్ అంటేనే భగ్గుమంటున్నారు. దీంతో పొత్తులపై అడుగు ముందుకు పడటం లేదు. చాణక్యుడి లాంటి కేసీఆర్ రాజకీయంగా నిస్సహాయంగా ఉండిపోయారన్న అభిప్రాయం తెలంగాణ రాజకీయవర్గాల్లో వినిపిస్తోంది.

# మన్ కీ బాత్ కార్యక్రమానికి మూడు నెలల బ్రేక్

ఈ సంఖ్య చాలా శుభప్రదమైంది కూడా. లోక్‌సభ ఎన్నికల్లో యువత పెద్ద ఎత్తున పోలింగ్‌లో పాల్గొని రికార్డు సృష్టించాలని కోరుకుంటున్నాను అని మోదీ అన్నారు. గుజరాత్‌లోని ద్వారకాలో భారత్‌లోనే అత్యంత పొడవైన కేబుల్ బ్రిడ్జ్ సుదర్శన్ సేతుని ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఓఖా, బెయిత్ ద్వారకా ద్వీపాలను కలుపుతూ ఈ వంతెనని నిర్మించారు. ఇందుకోసం ప్రభుత్వం రూ.979 కోట్లు ఖర్చు చేసింది. మొత్తం 2.3 కిలోమీటర్ల పొడవైన ఈ కేబుల్ బ్రిడ్జ్ నిర్మాణానికి 2017లో ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. ఓల్డ్ ద్వారకా, న్యూ ద్వారకాని ఇది అనుసంధానం చేస్తుందని ప్రభుత్వం వెల్లడించింది. నాలుగు లేన్‌లతో ఈ నిర్మాణం చేపట్టారు. 27.20 మీటర్ల వెడల్పుతో రోడ్డు నిర్మించారు. ఫుట్‌పాత్ కోసం 2.50 మీటర్ల వెడల్పుని కేటాయించారు. ఈ ఫుట్‌పాత్‌నీ చాలా ప్రత్యేకంగా తీర్చి దిద్దారు. గోడలపై భగవద్గీత శ్లోకాలు, శ్రీకృష్ణుడి చిత్రాలు పెయింట్ చేశారు. ముందు దీన్ని సిగ్నేచర్ బ్రిడ్జిగా చెప్పిన ప్రభుత్వం ఆ తరవాత సుదర్శన్ సేతు అనే పేరు పెట్టింది.ఓఖా పోర్ట్‌కి సమీపంలో ఉన్న బెట్ ద్వారకలో శ్రీకృష్ణుడి ద్వారాకాధీష్ ఆలయం ఉంది. ఈ వంతెనను ప్రారంభించిన తరవాత ప్రధాని మోదీ ఈ ఆలయంలో పూజలు నిర్వహించారు.

# పవన్ కల్యాణ్‌పై మూకుమ్మడి దాడి

వైఎస్ఆర్‌సీపీ నేతలు మాత్రం మొదటి నుంచి పవన్ ఏవో కొన్ని సీట్లు తీసుకుని పోటీ చేస్తారని ప్రచారం చేస్తూ వస్తున్నారు. ఆయనకు అరవై సీట్లు ఇస్తారని డెబ్బై సీట్లు ఇస్తారని కూడా ఆ పార్టీ సోషల్ మీడియా ప్రచారం చేసింది. జనసేన పార్టీకి అంత హైప్ ఎందుకు ఇస్తున్నారో రాజకీయాను కాస్త లోతుగా ఆలోచించే వారికే అర్థమవుతుంది.

### తక్కువ సీట్లు ఇచ్చారని జనసేన ఫ్యాన్స్‌ను రెచ్చగొట్టి టీడీపీకి వ్యతిరేకం చేసే ప్లాన్

పవన్ కల్యాణ్‌కు తక్కువ సీట్లు ఇచ్చారని వైసీపీ నేతలు ఆరోపణలు చేయడం పవన్ పై విమర్శలు చేయడం వెనుక ఉన్న కీలక అంశం పవన్ కల్యాణ్ ను అభిమానించే వారి ఓట్లను టీడీపీకి పడకుండా చేయడం. పొత్తుల్లో ఎవరికైనా ఓట్ల బదలాయింపు కీలకం. రెండు పార్టీల్లో ఒకరిపై ఒకరికి వ్యతిరేక త పెంచడం ద్వారా ఓట్లు బదిలీ జరగకుండా చూస్తే అది తమకే ప్లస్ అవుతుందని వైసీపీ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

అందుకే జనసేన ఫ్యాన్స్ ను టీడీపీపై రెచ్చగొట్టేందుకే ఈ తరహా విమర్శలు చేస్తున్నారన్న అభిప్రాయం వినిపిస్తోంది. అయితే పవన్ కల్యాణ్ ను వైసీపీ నేతలు వ్యక్తిగతంగా టార్గెట్ చేయడం వల్ల పొత్తులపై జనసైనికులు కూడా ఎంతో ఆసక్తిగా ఉన్నారు. వైసీపీ సర్కార్ ను పవన్ ను దూషించిన వారిని ఎలాగైనా ఓడించాలన్న పట్టుదలతో జనసైనికులు ఉన్నారని అంటున్నారు. క్షేత్ర స్థాయిలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో జనసైనికులు పవన్ కల్యాణ్ నేరుగా మద్దతు ప్రకటించకపోయినప్పటికీ టీడీపీకే మద్దతు తెలిపారని అంటున్నారు. ఈ పరిణామంతో వైసీపీ ప్రయత్నాలు సక్సెస్ కావని అంటున్నారు.

### ఎక్కువ సీట్లు ఇస్తే జనసేన సీట్లలో సులువుగాగెలవొచ్చని వైసీపీ ప్లాన్

జనసేన ఎక్కువ సీట్లు తీసుకుంటే ముందగా వైసీపీకే ఎక్కువ లాభమన్న అంచనాలు ఉన్నాయి. పెద్దగా బలం లేని చోట కూడా పోటీపడి సీటును తీసుకోవడం వల్ల ఆ అభ్యర్థిని సునాయసంగా ఓడించవచ్చని వైసీపీ ప్లాన్ కావొచ్చని అంచనా వేస్తున్నారు.

పొత్తుల రాజకీయాల్లో ప్రత్యర్థికి ఉండే వెసులుబాటు ఇదే. పొత్తుల్లో ఉన్న పార్టీలు వాటికి సంబంధించిన ఓటు బ్యాంకుల మధ్య సానుకూలత ఉంటే ఏమీ చేయలేరు. కానీ అలాంటి పరిస్థితి లేకపోతే బలహీనం ఉన్న పార్టీ పోటీ చేస్తే సలువుగా గెలుచుకోలగరు. జనసేన ఎక్కువ సీట్లలో పోటీ చేయాలని వైసీపీ ఈ కారణంగానే కోరుకుందన్న వాదన కూడా వినిపిస్తోంది.

### జనసేనపై విమర్శలు వైసీపీకే మిస్ ఫైర్

పొత్తుల విషయంలో పవన్ పై వైసీపీ నేతలు , మంత్రులు చేస్తున్న విమర్శలు ఆ పార్టీకి మిస్ ఫైర్ అయ్యే అవకాశం ఉందన్న అభిప్రాయం వినిపిస్తోంది. సోషల్ మీడియాలో పెద్దగా జనసేనతో సంబంధం లేని వారు తాము జనసేనకు ఓటు వేస్తామని టీడీపీకి వేయమని ప్రచారం చేస్తూ వస్తున్నారు. ఇదంతా ఎన్నికల స్ట్రాటజీ నిజమైన జనసేన ఓటర్లు మాత్రం ఈ సారి ప్రభుత్వంలో పవన్ కల్యాణ్ బలమైన పాత్ర పోషిస్తారన్న నమ్మకంతో ఉన్నారు. అందుకే జనసేన కు అండగా ఉండే వర్గాలన్నీ ఈ సారి కూటమిని దాటి పోవని అంచనా వేస్తున్నారు.

# మీరే ఫైనల్ కాదు

చేసారు. నిత్యం ప్రజల్లోనే ఉండాలని స్పష్టం చేసారు. అభ్యర్థుల పనితీరుపై ప్రతి వారం సమీక్ష జరుపుతామన్నారు. అభ్యర్థుల ఎవరి పనితీరు బాగా లేకుంటే టికెట్ నిరాకరించేందుకు వెనుకాడేది లేదని చంద్రబాబు తేల్చి చెప్పారు. జగన్‌పై అసంతృప్తిగా ఉన్న వైకాపా నేతలు వస్తే ఆహ్వానించాలని సూచించారు. జనసేన కేడర్ ను కలుపుకొని ఎన్నికల ప్రచారం కొనసాగించాలని నిర్దేశించారు. టికెట్ వచ్చింది కదా అని ధీమాగా ఉంటే నష్టపోతారని చంద్రబాబు హెచ్చరించారు.

### జగన్ దేనికైనా సిద్ధం

ఎన్నికల్లో గెలిచేందుకు జగన్ దేని కైనా సిద్ధపడతారని అభ్యర్థులను చంద్రబాబు అలర్ట్ చేసారు. పార్టీలో సీటు రాని అసంతృప్తుల వద్దకు వెళ్లి వారిని కలుపుకొని వెళ్లాలని సూచించారు. సీటు వచ్చినట్లేనని ఎవరూ ధీమాగా ఉండవద్దని పేర్కొన్నారు. ప్రతీ అభ్యర్థి ఒక న్యాయవాదిని పెట్టుకోవాలని చంద్రబాబు స్పష్టం చేసారు. స్థానిక అంశాలతో పాటుగా ప్రత్యర్థి పార్టీ అభ్యర్థి తో జరిగిన నష్టం గురించి ప్రజలకు వివరించాలని చెప్పారు. స్థానిక అంశాలను ప్రభావితం చేసే విధంగా ప్రచారం ఉండాలన్నారు. సీనియర్లు అయినా చివరి వరకు ప్రజల్లో ఉంటేనే సీటు ఉంటుందని తేల్చి చెప్పారు. ప్రచార నిర్వహన.. కార్యాచరణ పైన అభ్యర్థులకు దిశా నిర్దేశం చేసారు.

### అసంతృప్తులకు బుజ్జగింపులు

ఇటు సీటు దక్కని ముఖ్య నేతలను చంద్రబాబు స్వయంగా బుజ్జగిస్తున్నారు. మాజీ మంత్రి ఆలపాటి రాజాకు సీటు ఇవ్వకపోవటానికి కారణాలను వివరించారు. పొత్తులు, సర్దుబాట్లకు సహకరించాలని సూచించారు. భవిష్యత్ తగిన ప్రాధాన్యత ఇస్తానని హామీ ఇచ్చారు. అదే విధంగా అనకాపల్లి సీటు ఆశించిన పీలా గోవిందరావును అయ్యన్నపాత్రుడు చంద్రబాబు వద్దకు తీసుకొచ్చారు. పెనుకొండ సీటు రాక ఆగ్రహంతో ఉన్న పార్ధసారధితో పరిటాల సునీత మాట్లాడారు. ఆయన చంద్రబాబు ను కలవనున్నారు. బీజేపీతో పొత్తు విషయం పైన స్పష్టత వచ్చిన తరువాత చివరి విడత అభ్యర్థుల జాబితా విడుదల చేస్తామని చంద్రబాబు చెప్పుకొచ్చారు. ప్రతీ అభ్యర్థి ప్రజల్లోనే ఉండాలని ఆదేశించారు.

# తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా శ్రీనివాస్ రెడ్డి

పోస్టులను రద్దు చేసింది. మరోవైపు అధికారుల బదిలీలు సైతం కొనసాగుతున్నాయి. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సైతం ఇటీవల మాట్లాడుతూ రాష్ట్ర ప్రెస్ అకాడమీ ఛైర్మన్ పదవిని త్వరలోనే భర్తీ చేస్తామని చెప్పారు. దాని ప్రకారం గానే తెలంగాణ ప్రెస్ అకాడమీ ఛైర్మన్‌గా కె.శ్రీనివాస్ రెడ్డిని నియమించింది ప్రభుత్వం. దాంతో ప్రెస్ అకాడమీ తదుపరి చైర్మన్ ఎవరు అనే చర్చకు తెరపడింది. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనూ కె. శ్రీనివాస్ రెడ్డి ప్రెస్ అకాడమీ ఛైర్మన్‌గా సేవలు అందించారు. ఈ సీనియర్ జర్నలిస్ట్ ప్రస్తుతం ప్రజాపక్షం పత్రికకు ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నట్లు సమాచారం. చంద్రబాబు హయాంలో ప్రెస్ అకాడమీ ఛైర్మన్‌గా సేవలు అందించిన జర్నలిస్ట్‌కు రేవంత్ రెడ్డి సర్కార్ మరోసారి బాధ్యతలు అప్పగించడం హాట్ టాపిక్ అవుతోంది.

# విచారణకు హాజరుకాలేను

లేదా ఉపసంహరించుకోవాలని సీబీఐని కవిత కోరారు. వీటితే పాటు లేఖలో కవిత పలు కీలక అంశాలను ప్రస్తావించారు. సీఆర్పీసీ సెక్షన్ 41ఏ కింద నోటీసులు ఇవ్వడం సబబు కాదని ఎమ్మెల్సీ కవిత అభిప్రాయం వ్యక్తం చేశారు. 2022 డిసెంబరులో అప్పటి ఐవో ఇదే తరహా నోటీసును సెక్షన్ 160 కింద ఇచ్చారని గుర్తు చేసిన కవిత గతంలో జారీ చేసిన సెక్షన్ 160 నోటీసుకు ప్రస్తుత సెక్షన్ 41ఏ నోటీసు పూర్తి విరుద్ధంగా ఉందని అభ్యంతరం వ్యక్తం చేశారు. సెక్షన్ 41ఏ కింద ఎందుకు, ఏ పరిస్థితుల్లో నోటీసులు ఇచ్చారో స్పష్టత లేదన్నారు. నోటీసు జారీ చేసిన సందర్భం కూడా ఆలోచింపజేస్తున్నదని అనుమానం వ్యక్తం చేశారు. పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో నోటీసులు జారీ చేయడం అనేక ప్రశ్నలకు తావునిస్తోందని కవిత లేఖలో పేర్కొన్నారు. తనకు ఎన్నికల ప్రచార బాధ్యతలు ఉన్నందున ఢిల్లీకి పిలవడం అనేది ఎన్నికల ప్రక్రియలో పాల్గొనకుండా అవరోధం కలిగిస్తుందని చెప్పుకొచ్చారు. ఇది తన ప్రజాస్వామిక, రాజ్యంగ హక్కులకు భంగం కలిగిస్తుందన్నారు. సీబీఐ చేస్తున్న ఆరోపణల్లో తన పాత్ర లేదని పైగా కేసు కోర్టులో పెండింగ్‌లో ఉందని గుర్తు చేశారు.ఈడీ నోటీసులు జారీ చేయగా తాను సుప్రీం కోర్టును ఆశ్రయించానని లేఖలో కవిత పేర్కొన్నారు. ఆ కేసు సుప్రీం కోర్టులో పెండింగ్‌లో ఉందని ఆ కేసులో తీర్పు వచ్చే వరకు తనను విచారణకు పిలవబోమని అదనపు సొలిసిటర్ జనరల్ సుప్రీం కోర్టుకు హామీ ఇచ్చినట్టుగా గుర్తు చేశారు. సుప్రీం కోర్టులో హామీ సీబీఐకి కూడా కూడా వర్తిస్తుందన్నారు. గతంలోనూ సీబీఐ బృందం హైదరాబాద్‌లోని తన నివాసానికి వచ్చినప్పుడు విచారణకు సహకరించానని కవిత చెప్పుకొచ్చారు. నియమ నిబంధనలకు కట్టుబడి ఉండే దేశ పౌరురాలిగా సీబీఐ దర్యాప్తునకు ఎప్పుడైనా తప్పకుండా సహకరిస్తానన్నారు. కానీ 15 నెలల విరామం తరువాత ఇప్పుడు పిలవడం, సెక్షన్ల మార్పు అనేక అనుమానాలకు తావిస్తుందని అనుమానం వ్యక్తం చేశారు. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో తనకు పార్టీ అధిష్ఠానం కొన్ని బాధ్యతలు అప్పగించిందని కవిత తెలిపారు. రానున్న ఆరు వారాల పాటు రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల ప్రచారం, సమావేశాల షెడ్యూల్ ఖరారైందని వివరించారు. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో రానున్న 6 వారాల పాటు పార్టీ సమావేశాల్లో పాల్గొంటానని ఈ రీత్యా ఫిబ్రవరి 26వ తేదీన విచారణకు హాజరుకాలేనని లేఖలో స్పష్టం చేశారు. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో జారీ చేసిన నోటీసులను నిలిపివేతకు పరశీలించండి అని విజ్ఞప్తి చేశారు కల్వకుంట్ల కవిత.

# కాంగ్రెస్‌లో చేరిన జీహెచ్‌ఎంసీ డిప్యూటీ మేయర్

పార్టీలో చేరిన జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి దంపతులకు శు భాకాంక్షలు తెలిపారు. టీఆర్ఎస్ పార్టీ కోసం 24 సంవత్సరాలు కష్టపడ్డ వారిని కాకుండా పార్టీకి సంబంధం వ్యక్తులను పదవులు కట్టబెట్టడం సరికాదని వారు మంచి నిర్ణయం తీసుకున్నారని మంత్రి అన్నారు. టీఆర్ఎస్ పేరుతో వచ్చిన బీఆర్ఎస్ పార్టీ అమరుల త్యాగాలపై ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకొని తెలంగాణ ఉద్యమకారులను విస్మరించిందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలందరిని సంక్షేమ అభివృద్ధి వైపు నడిపించేందుకు కట్టుబడి ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో ప్రతి నాయకుడికి సముచిత స్థానం ఉంటుందని అన్నారు. డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత మాట్లాడుతూ "బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం 2000 సంవత్సరం నుంచి బీఆర్ఎస్ పార్టీలో పనిచేశాను. బీఆర్ఎస్ పార్టీలో ఉద్యమకారులుగా మాకు సరైన న్యాయం జరగలేదు. కాంగ్రెస్ పార్టీలో చేరడం అత్తగారింటి నుండి తల్లి గారి ఇంటికి వచ్చినంత ఆనందం కలిగింది. ఎవరి ఒత్తిడి లేకుండానే ఇష్టపూర్తిగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నాను" అని శ్రీలత రెడ్డి అన్నారు.

### మాతోనే మొదలై మాతోనే ముగుస్తుంది

మోతే శోభన్ రెడ్డి మాట్లాడుతూ.. "తెలంగాణ ఉద్యమకారులను మాజీ ముఖ్యమంత్రి పక్కన పెట్టడం రాజీనామా చేయడం జరిగింది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఉద్యమకారులను కాదని ధనబలం ఉన్నటువంటి వ్యక్తులనే ప్రోత్సహిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమం మా కుటుంబంలో మా తమ్ముడుతో మొదలైంది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారుల పట్ల తీసుకున్న నిర్ణయం పట్ల విశ్వాసంతో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నాం. ఉద్యమ పార్టీగా తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ ఏర్పడినప్పటికీ ఉద్యమకారులను గుర్తించకపోవడం పట్ల కాంగ్రెస్ వైపు రావడం జరిగింది. కాంగ్రెస్ పార్టీలో ఉంటే ఉద్యమకారులకు గౌరవం దక్కుతుందనే ఉద్దేశంతో పార్టీలో చేరాం. గ్రేటర్ హైదరాబాద్ లో మా తోనే టీఆర్ఎస్ పార్టీ మొదలైంది మాతోనే బీఆర్ఎస్ పార్టీ ముగుస్తుంది" అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ ఫ్లోర్ లీటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి గారు, ఖైరతాబాద్ డిసిసి అధ్యక్షులు రోహిన్ రెడ్డి గారు, కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ గారు, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డి గారు తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో గంజాయి చాక్లెట్ల కలకలం

ప్రాంతంలోని ఫురక్ కంతా ప్రాంతంలో ఓ చిన్న కిరాణా షాపును నిర్వహిస్తున్నాడు. ఆ షాపులో నిత్యావసర సరుకులతో పాటు గంజాయి చాక్లెట్లను కూడా విక్రయిస్తున్నాడు. పక్కా సమాచారం మేరకు బాలానగర్ ఎస్‌వోటీ పోలీసులు అనంత కుమార్ దుకాణంపై దాడి చేశారు. ఈ దాడుల్లో భాగంగా షాపులో తనిఖీలు చేపట్టగా మూడు ప్యాకెట్లలో 125 గంజాయి చాక్లెట్లు బయటపడ్డాయి. ప్రాథమిక విచారణలో భాగంగా నిందితుడు అనంత కుమార్ గంజాయి చాక్లెట్లను ఒడిశా నుంచి బాలానగర్ ప్రాంతానికి తీసుకొచ్చి కూలీలకు, విద్యార్థులకు అమ్ముతునట్లు పోలీసులు గుర్తించారు.

ఈ మేరకు నిందితుడిపై బాలానగర్ పోలీసులు కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నారు. కాగా, ఇటీవల కాలంలో రంగారెడ్డి జిల్లా పరిధిలోని ఓ గవర్నమెంట్ స్కూల్ విద్యార్థులకు కూడా గంజాయి చాక్లెట్లు విక్రయించారు. స్కూల్‌లో విద్యార్థులు వింతగా ప్రవర్తించటాన్ని గమనించిన టీచర్లు ఆరా తీయగా గంజాయి చాక్లెట్ల వ్యవహారం బయటపడింది. స్కూల్ సమీపంలోని చిల్లరకొట్టు డబ్బాల్లో ఈ చాక్లెట్లు విక్రయిస్తున్నారని గుర్తించి నిందితులను పట్టుకొని జైలుకు పంపించారు.

# నాకు నోబెల్ ఇవ్వాలి

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) లోక్‌సభ ఎన్నికల ముందు ఆమ్ ఆద్మీ పార్టీ, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ మధ్య ఇప్పటికే తీవ్ర మాటల యుద్ధం కొనసాగుతోంది. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసుకు సంబంధించి ఇప్పటికే బీజేపీపై ఆప్ నేతలు ఆప్ నేతలపై బీజేపీ నేతలు పరస్పరం తీవ్ర విమర్శలు చేసుకుంటున్న వేళ అరవింద్ కేజ్రీవాల్ కీలక వ్యాఖ్యలు చేశారు. తనకు నోబెల్ బహుమతి ఇవ్వాలని తెలిపారు. ఈ సందర్భంగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తున్నా ఢిల్లీ అభివృద్ధి కోసం తాను నిరంతరం కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. కేంద్రంలోని బీజేపీ నేతృత్వంలోని నరేంద్ర మోదీ సర్కారు మొదటి నుంచీ తనపై కక్షపూరిత వైఖరి ప్రదర్శిస్తోందని కేజ్రీవాల్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈ క్రమంలోనే ఢిల్లీలో ఆమ్ ఆద్మీ ప్రభుత్వం పాలన అందించకుండా కేంద్ర ప్రభుత్వం అడుగడుగునా అడ్డుకుంటోందని ఆరోపించారు. తాము అధికారంలోకి వచ్చాక ఢిల్లీలో ఇప్పటికే ఎన్నో పాఠశాలలు, ఆస్పత్రులు కట్టి విద్యా, వైద్య రంగాల్లో ఎంతో అభివృద్ధిని సాధించిందని పేర్కొన్నారు. అయితే ఢిల్లీలో తమ ప్రభుత్వం మరిన్ని పాఠశాలలు, ఆస్పత్రులు కట్టకుండా అడ్డుకుంటోందని విమర్శించారు.బీజేపీ పాలకుల పిల్లలతో సామానంగా సామాన్య ప్రజల పిల్లలు కూడా చదువుకోవడం కేంద్ర ప్రభుత్వ పాలకులకు అస్సలు ఇష్టం లేదని కేజ్రీవాల్ మండిపడ్డారు. బీజేపీ కుట్రలను ఎదుర్కొంటూ ఢిల్లీలో పరిపాలన ఎలా కొనసాగిస్తున్నానో తనకు మాత్రమే తెలుసునని ఢిల్లీ సీఎం చెప్పారు. అందుకుగానూ తనకు నోబెల్ బహుమతి ఇవ్వాలని వ్యాఖ్యానించారు. ఈ క్రమంలోనే తాజాగా నిర్వహించిన ఓ బహిరంగ సభలో మాట్లాడిన కేజ్రీవాల్ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీపై తీవ్ర విమర్శలు చేశారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అఘాయిత్యాలను ఎదిరిస్తూ ఢిల్లీ ప్రభుత్వాన్ని నడుపుతున్న నాకు మీరే నోబెల్ బహుమతులని ప్రజలను ఉద్దేశించి పేర్కొన్నారు. ఢిల్లీలో ఏ గల్లీకి వెళ్లినా ఆమ్ ఆద్మీ పార్టీనే నమ్ముకుంటున్నామని ప్రజలు చెప్పినట్లు తెలిపారు. ఆమ్ ఆద్మీ పార్టీ మాత్రమే తమ జీవితాలను మార్చాలని ప్రజలు చెబుతున్నారని కేజ్రీవాల్ వివరించారు. ఈ ఎన్నికల్లో బీజేపీకి ఢిల్లీ వాసులు సరైన సమాధానం చెబుతారని హెచ్చరించారు.

# మార్చి నుంచి కరెంట్ బిల్లులు కట్టకండి

హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రసంగించిన భట్టి విక్రమార్క ఈ మేరకు కీలక ప్రకటన చేశారు. గత పదేళ్లుగా విద్యుత్ పాలసీ లేకపోవడంతో రాష్ట్రానికి ఎవరూ రాలేదని భట్టి విక్రమార్క చెప్పుకొచ్చారు. రాష్ట్రంలోని బొగ్గు గనులన్నీ సింగరేణికే చెందాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్టుగా వివరించారు. 80 శాతం ఉద్యోగాలు స్థానికులకే ఇవ్వాలని రాష్ట్ర సర్కారు ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. అయితే గత పదేళ్లుగా కనీస వేతన చట్టం లేక లక్షలాది మంది కార్మికులు నష్టపోయారని భట్టి విక్రమార్క వివరించారు. శ్రీశైలం, నాగార్జునసాగర్, ఎస్ఆర్ఎస్పీ భారీ ప్రాజెక్టులపై పంప్ స్టోరేజ్‌కి ప్రణాళికలు చేస్తున్నామన్నారు భట్టి. ఇప్పటికే రెండు పథకాలను అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఫిబ్రవరి 27న చేవెళ్లలో నిర్వహించిన బహిరంగ సభలో మరో రెండు పథకాలు అమలు చేయనున్నట్టు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. డ్వాక్రా సంఘాలకు త్వరలోనే వడ్డీ లేని రుణాలు కూడా అందించనున్నట్టు ప్రకటించారు. ఫిబ్రవరి 26 సాయంత్రం 43 వేల మంది సింగరేణి కార్మికులకు కోటి రూపాయల బీమా పథకాన్ని సైతం ప్రారంభిస్తున్నట్టు భట్టి విక్రమార్క వెల్లడించారు. గత పదేళ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వం మాటలకే పరిమితం కావటం వల్ల సింగరేణిలో ఉద్యోగుల సంఖ్య పూర్తిగా తగ్గిపోయిందన్నారు భట్టి విక్రమార్క. రాష్ట్రంలో పుట్టిన ప్రతి బిడ్డకు ఉద్యోగం కల్పించడమే ఇందిరమ్మ సంక్షేమ రాజ్యం లక్ష్యమని చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వం ప్రారంభించిన భద్రాద్రి, యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రాలు రాష్ట్రానికి గుదిబండలా మారాయని భట్టి విక్రమార్క వివరించారు.

# ఫెమా కేసులో హీరానందానీ ప్రమోటర్లకు ఈడీ సమన్లు




హీరానందానీ గ్రూప్ ప్రమోటర్ నిర్జన్ హీరానందానీ, ఆయన తనయుడు దర్శన్ హీరానందానీలకు ఈడీ సమన్లు జారీ చేసింది. ఈ విషయాన్ని ఈడీ వర్గాలు వెల్లడించాయి. ఈ నెల 26న ముంబయిలోని ఈడీ కార్యాలయంలో విచారణకు హాజరై సమన్లలో పేర్కొన్నట్లు ఈడీ వర్గాలు తెలిపాయి. దర్శన్ హీరానందాని గత కొద్దిరోజులుగా దుబాయిలో నివాసం ఉంటున్నారు. ఫారిన్ ఎక్స్ఛేంజ్ మేనేజ్‌మెంట్ యాక్ట్ నిబంధనల ప్రకారం గత వారం ముంబయి పరిసర ప్రాంతాల్లో ఈడీ హీరానందానీ గ్రూప్‌కు చెందిన నాలుగు చోట్ల ఈడీ సోదాలు నిర్వహించింది. విదేశీ లావాదేవీలతో పాటు బ్రిటిష్ వర్జిన్ ఐలాండ్స్ ఉన్న ట్రస్ట్ లబ్ధిదారులను సైతం ఏజెన్సీ విచారిస్తున్నది. విచారణకు ఈడీకి సహకరిస్తామని హీరానందానీ గ్రూప్ తెలిపింది. ఈడీ దర్యాప్తుతో తృణమూల్ కాంగ్రెస్ నాయకురాలు మహువా మొయిత్రాకు ఎలాంటి సంబంధం లేదని అధికార వర్గాలు తెలిపాయి. గతేడాది డిసెంబర్‌లో లోక్‌సభ నుంచి మహువా మొయిత్రా బహిష్కరణకు గురైన విషయం తెలిసిందే. దర్శన్ హీరానందానీ కోరిక మేరకు లోక్‌సభలో మహువా మొయిత్రా ప్రశ్నలు అడిగినట్లుగా బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబే ఆరోపించారు. బహుమతుల కోసం మొయిత్రా అదానీ గ్రూప్‌ను, ప్రధాని నరేంద్ర మోదీని లక్ష్యంగా చేసుకొని ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారని ఆరోపించారు. తనపై వచ్చిన ఆరోపణలు మహువా ఖండించారు.

# కారు బానెట్‌పై వేలాడిన వ్యక్తి.. మూడు కిలోమీటర్లు నడిపిన డ్రైవర్




లక్నో: ఒక వ్యక్తి కారు బానెట్‌పై ప్రమాదకరంగా వేలాడాడు. పట్టించుకోని డ్రైవర్ మూడు కిలోమీటర్ల దూరం వరకు డ్రైవ్ చేశాడు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దేశ రాజధాని ఢిల్లీ శివారు ప్రాంతమైన ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో ఈ సంఘటన జరిగింది. శనివారం మధ్యాహ్నం రెండు కార్లు ఢీకొన్నాయి. దీంతో ఇద్దరు వ్యక్తుల మధ్య వాగ్వాదం జరిగింది. ఈ నేపథ్యంలో కారును నిలిపేందుకు ఒక వ్యక్తి ప్రయత్నించాడు. అయితే డ్రైవర్ కారును నడపడంతో ఆ వ్యక్తి బానెట్‌పై పడ్డాడు. ప్రమాదకరంగా వేలాడాడు. అయినప్పటికీ డ్రైవర్ ఆ కారును ఆపలేదు. సుమారు మూడు కిలోమీటర్ల వరకు కారును అలా డ్రైవ్ చేశాడు. ఆ వ్యక్తిని బానెట్‌పై లాక్కెళ్లాడు. రోడ్డుపై వెళ్లేవారు, ఇతర వాహనదారులు ఇది చూసి షాక్ అయ్యారు. కాగా, కారు బానెట్‌పై ఉన్న వ్యక్తి చివరకు తప్పించుకున్నాడు. దీని గురించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు ఆ కారును గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఆ డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మరోవైపు సీసీటీవీలో రికార్డైన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.




# బడ్జెట్‌లో పోటాపోటీ

ఇంటింటికీ పరిచయమైన ఓటీటీ.. సినీ ఇండస్ట్రీకి కొత్త సవాలు విసురుతున్నది. ఎంత గొప్ప సినిమా అయినా.. నెల రోజుల్లో ఓటీటీలో ప్రత్యక్షమవుతున్నది. దీంతో ప్రేక్షకులను థియేటర్లకు రప్పించడం దర్శక, నిర్మాతలకు కత్తి మీద సాములా తయారైంది. ఈ సినిమా థియేటర్‌లో చూస్తేనే కిక్కు వస్తుంది అనుకునేలా చిత్రాలను నిర్మిస్తున్నారు. యాక్షన్ సీక్వెన్స్, విజువల్ ఎఫెక్ట్స్ కోసం కోట్లు ఖర్చు చేస్తున్నారు. నిర్మాణంలో ఉన్న 'సింగమ్ అగైన్' సినిమాలో ఒకే యాక్షన్ ఎపిసోడ్ కోసం ఏకంగా రూ.25 కోట్లు వెచ్చించారట నిర్మాతలు. అజయ్ దేవ్‌గణ్, అక్షయ్ కుమార్, రణ్‌వీర్‌సింగ్, టైగర్ ష్రాఫ్, విక్కీ కౌశల్, దీపికా పదుకొణె ఇలా భారీ తారాగణం ఇందులో నటిస్తున్నది. ఈ సినిమా బడ్జెట్ రూ.250 కోట్లు దాటేలా ఉందని ఇండస్ట్రీ టాక్! ప్రతి సన్నివేశాన్నీ ప్రేక్షకులు మెచ్చేలా చిత్రిక పట్టాలన్న లక్ష్యంతో రాజీ పడకుండా ఖర్చు చేస్తున్నారట. అక్షయ్ కుమార్, సంజయ్ దత్, సునీల్ శెట్టి తదితరులు నటిస్తున్న సినిమా 'వెల్‌కం టు జంగిల్'. ఈ సినిమా నిర్మాణ వ్యయం నటీనటుల రెమ్యునరేషన్ కాకుండా రూ.100 కోట్లు దాటుతున్నదట. దాదాపు పాతికేళ్ల తర్వాత నిర్మాత కరణ్ జోహార్, సల్మాన్ ఖాన్ జోడీ కడుతున్న చిత్రం 'బుల్'. 'షేర్షా' ఫేమ్ విష్ణువర్ధన్ దీనికి దర్శకుడు. ఇందులో సల్మాన్ ఆర్మీ బ్రిగేడియర్‌గా నటిస్తున్నారు.

యుద్ధ సన్నివేశాలను ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి భారీ ఎత్తున ప్లాన్ చేస్తున్నారట. రూ.150 కోట్ల బడ్జెట్‌తో దీన్ని తెరకెక్కిస్తున్నట్టు తెలుస్తున్నది. మొత్తంగా ఓటీటీకి ఓటేస్తున్న ప్రేక్షకులను థియేటర్లకు రప్పించడానికి ఆరాటపడుతున్న సినీజనం.. బడ్జెట్ విషయంలో కాంప్రమైజ్ కావొద్దని ఫిక్సయినట్టున్నారు!

## ప్రాణాలకు తెగించి
# ఆ సీన్స్ చేశాను



కియారా అద్వానీ అద్భుత సౌందర్యరాశి. దానికి తగ్గట్టే సున్నితమైన పాత్రలు చేస్తూ దేశవ్యాప్తంగా అభిమానులను సొంతం చేసుకున్నది కియారా. ప్రస్తుతం ఆమె కెరీర్‌లో ఇప్పటివరకూ చేయని భిన్నమైన పాత్రను చేసే పనిలో ఉన్నది ఈ అందాలభామ. వివరాల్లోకెళ్తే.. ప్రస్తుతం ఆమె నటిస్తున్న చిత్రాల్లో ప్రతిష్టాత్మక చిత్రంగా 'డాన్3'ని చెప్పుకోవాలి. 'డాన్' ఫ్రాంచైజ్‌లో ఇప్పుడు కియారా కూడా భాగమయ్యారు. ప్రియాంక చోప్రా బాధ్యతను ఈసారికి కియారా తీసుకున్నారని చెప్పొచ్చు. ఇందులో కథానాయకుడిగా రణ్‌బీర్‌సింగ్ నటిస్తున్న విషయం తెలిసిందే.వచ్చే ఏడాది ఈ చిత్రం విడుదల కానుంది. ఇదిలావుంటే రీసెంట్‌గా ఈ సినిమాలోని తన పాత్ర గురించి మీడియాతో మాట్లాడింది కియారా. 'నా కెరీర్‌లో ప్రత్యేకమైన సినిమా 'డాన్ 3'. తొలిసారి ఈ సినిమాకోసం యాక్షన్ సీన్స్‌లో నటించాను. ఈ కేరక్టర్‌కోసం యాక్షన్ కొరియోగ్రాఫర్ దగ్గరకెళ్లి ప్రత్యేకంగా శిక్షణ తీసుకున్నాను. ప్రాణాలకు తెగించి ఆ సీన్స్‌లో నటించాను. ఇంకా చేయాల్సిన సీన్స్ చాలా ఉన్నాయి. ఇందులో నా పాత్ర పేరు రోమా. ఈ పాత్రలో కొత్త కియారాను చూస్తారు. థియేటర్‌లో ప్రేక్షకులతో కలిసి ఈ సినిమా చూడాలని ఉంది' అని ఆనందం వ్యక్తం చేసింది కియారా అద్వానీ.

# అవన్నీ రూమర్స్..

### – అనుకున్న తేదీకే ప్రభాస్ 'కల్కి 2898 ఏడీ'

తప్పుడు వార్తలను సృష్టించడమే కొందరి జీవన విధానం. రేటింగుల కోసం వాస్తవాలను మరుగున పరచడమే వీరి వృత్తి. ప్రభాస్ 'కల్కి 2898 ఏడీ' సినిమా తాజాగా వీరి బారిన పడింది. ఈ సినిమాను మే 9న విడుదల చేయనున్నట్టు ఇప్పటికే మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, ఈ సినిమా విడుదల వాయిదా పడే అవకాశాలు ఉన్నాయంటూ సామాజిక మాధ్యమాల్లో వార్తలు వెలువడ్డాయి. 'కల్కి 2898 ఏడీ' అత్యంత భారీ బడ్జెట్‌తో రూపొందుతోన్న సోషియో ఫాంటసీ ఫిక్షన్ మూవీ కావడం, ప్రభాస్, అమితాబ్, కమల్‌హాసన్, దీపిక పదుకొణే, దిశా పటానీ, పశుపతి లాంటి సూపర్‌స్టార్స్ ఇందులో నటిస్తుండటం.. పైగా సీజీ వర్క్‌తో కూడిన సన్నివేశాలు ఎక్కువగా ఉండటం.. ఈ కారణాలవల్ల విడుదలకు ఇంకాస్త జాప్యం జరిగే అవకాశాలున్నాయనేది ఈ వార్తల సారాంశం. ఈ నేపథ్యంలో ఈ రూమర్లపై చిత్రబృందం స్పందించింది.



ప్రభాస్‌కి సంబంధించిన 'జస్ట్ ది వార్మ్ అప్' క్యాప్షన్‌తో వీడియోను విడుదల చేసింది. ఈ వీడియో ద్వారా మే 9నే 'కల్కి 2898 ఏడీ' విడుదల కానుందని మేకర్స్ తెలిపారు. వైజయంతీ మూవీస్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నది.

## టాలీవుడ్‌పై కేంద్రీకృతమైన
# అందాల తుఫాను.. నేహా శెట్టి



కర్ణాటకలోని మంగళూరు తీరం మనోహరంగా ఉంటుంది. అక్కడి అరబిక్ కడలి అందాన్ని మించిన సొగసరి నటీమణులకు మంగళూరు కేరాఫ్. 'డీజే టిల్లూ'తో తెలుగువారిని ఉర్రూతలూగించిన నటి నేహా శెట్టిదీ ఆ ఊరే! కన్నడ తీరంలో మొదలైన ఈ అందాల తుఫాను ఇప్పుడు టాలీవుడ్‌పై కేంద్రీకృతమైంది. వరుస అవకాశాలతో ఎడతెరిపి లేకుండా విజయాలు సాధిస్తున్నది. త్వరలోనే 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' సినిమాతో అభిమానులను అలరించడానికి సిద్ధమవుతున్న నేహా పంచుకున్న కబుర్లు ఆమె మాటల్లోనే.. చీవష్టు గాష్టవ్ఎ% ఎ చిన్నప్పటి నుంచి సినిమాల్లో నటించాలన్న ఆసక్తి ఉండేది. కానీ సినిమా ఇండస్ట్రీకీ, మా కుటుంబానికీ సంబంధమే లేదు. మా అమ్మ డెంటిస్ట్. నాన్న బిజినెస్‌మ్యాన్. స్కూల్ డేస్‌లో డ్యాన్స్ అంటే ఆసక్తి ఉండేది. స్కూల్ డ్రామాల్లో తప్పకుండా పాల్గొనేదాన్ని. తరచూ సినిమాలు చూసేదాన్ని. హీరోయిన్లు వేసుకున్నట్టుగా దుస్తులు ధరించేదాన్ని. సినిమాలో హీరోయిన్లు వేసిన డ్రెస్ మళ్లీ వేసుకోరు కదా.. నేనూ అలాగే ఒకసారి ధరించిన డ్రెస్ మళ్లీ వేసుకోనని మారాం చేసేదాన్ని. ఇలా సినిమాల ప్రభావం నామీద చాలానే ఉంది.మాది మంగళూరు. మోడల్, యాక్టర్ కావాలన్న లక్ష్యంతోనే బెంగళూరుకు వచ్చాను. డ్యాన్స్ క్లాస్‌లకు వెళ్తుండేదాన్ని. చిన్నప్పుడే హార్లిక్స్ ప్రకటనలో నటించే అవకాశం వచ్చింది. షూటింగ్ భలేగా అనిపించింది. నేను నటించిన యాడ్ టీవీలో వస్తుంటే థ్రిల్ అయ్యేదాన్ని. కాలేజ్ ఏజ్‌కు వచ్చాక మోడలింగ్‌లో శిక్షణ తీసుకున్నా. అప్పుడు కూడా సినిమా అవకాశాలు ఎలా వస్తాయన్న విషయం నాకు అర్థమయ్యేది కాదు! కానీ, చాన్స్ వచ్చినప్పుడు సిద్ధంగా ఉండాలనే తపన మాత్రం బలంగా ఉండేది.ఐశ్వర్యరాయ్, శిల్పాశెట్టి, దీపిక.. వీళ్లంతా మోడలింగ్ నుంచే సినిమాల్లోకి వచ్చారు! అందుకే, సినిమాల్లోకి ఎంట్రీ ఇవ్వడానికి మోడలింగ్ ఒక్కటే దారి అనిపించింది. మోడలింగ్‌లో ఉన్నప్పుడే మిస్ మంగళూరు, మిస్ సౌత్ ఇండియా కాంటెస్ట్‌లో పాల్గొన్నాను. ఆ ప్రయత్నాలే కన్నడ చిత్రం 'ముంగారు మళె 2'లో అవకాశం వచ్చేలా చేశాయి. అలా నటిని కావాలన్న నా కల నెరవేరింది. మొదటి సినిమా పూర్తయ్యాక తెలుగులో అవకాశాలు వచ్చాయి. 'డీజే టిల్లూ'తో నా జర్నీ సక్సెస్‌ఫుల్‌గా ప్రారంభమైంది.

'డీజే టిల్లూ'లో నాది చాలెంజింగ్ రోల్. అందులో 'రాధిక' పాత్ర నాకే కాదు, ప్రేక్షకులకూ ఎప్పటికీ గుర్తుండిపోతుంది. నేను బయట కనిపిస్తే అదే పేరుతో పిలుస్తుంటారు. ఆ పాత్ర ప్రేక్షకులకు అంత దగ్గరైంది. ఆ తర్వాత వచ్చిన 'మెహబూబా', 'గల్లీరౌడీ', 'రూల్స్ రంజన్', 'బెదురులంక' సినిమాల్లోనూ మంచి పాత్రలు వచ్చాయి. మంచి స్క్రిప్టులు వస్తున్నాయి. విడుదలకు సిద్ధంగా ఉన్న 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' సినిమాలో డిఫరెంట్ రోల్‌లో కనిపిస్తాను.మాధురీ దీక్షిత్, శ్రీదేవి, సౌందర్య నా అభిమాన నటులు. చిన్నప్పుడు వారిని చూస్తూ పెరిగాను. ఎలాంటి పాత్రనైనా మెప్పించగల నటనా సామర్థ్యం వారిది. మాధురి డ్యాన్సంటే కన్నార్పకుండా చూస్తాను. యాక్టింగ్‌లో వాళ్లే నాకు ఆదర్శం. నేను ఆరాధించే నటీమణుల్లా సుదీర్ఘకాలం ప్రేక్షకులను అలరించాలని ఆశిస్తున్నాను.

# సింగపూర్ సెలూన్ (తమిళం)



నయనతార ప్రధాన పాత్రలో వచ్చిన 'అమ్మోరు తల్లి' సినిమాతో ఆర్జే బాలాజీ తెలుగులో ఓటీటీ ప్రేక్షకులకు దగ్గరయ్యాడు. ఆ చిత్రంలో అతని కామెడీ టైమింగ్‌కు చాలామంది అభిమానులు అయ్యారు. తాజాగా బాలాజీ నటించిన 'సింగపూర్ సెలూన్' చిత్రం తమిళ వెర్షన్‌ను కూడా తెలుగు ప్రేక్షకులు చూస్తున్నారంటే.. ఓటీటీలో అతనికి ఉన్న క్రేజ్ ఏంటో అర్థం చేసుకోవచ్చు. కథలోకి వెళ్తే.. కదిర్ (ఆర్జే బాలాజీ) తెన్‌కాశీలో ఉంటుంటాడు. చిన్నప్పటి నుంచి 'సింగపూర్ సెలూన్' నిర్వాహకుడు చాచా (లాల్) అంటే అతనికి ప్రాణం. ఆయన స్ఫూర్తితోనే పెద్దయ్యాక మంచి హెయిర్ స్టయిలిస్ట్ కావాలనుకుంటాడు. పట్నంలో ఇంటర్ పూర్తిచేసి ఊరికి వచ్చేసరికి చాచా సెలూన్ మూతబడుతుంది. అతను ఏమయ్యాడో తెలియదు. ఈ పరిస్థితుల్లో ఇంజినీరింగ్‌లో సీటు వచ్చినా కాదనుకొని కటింగ్ షాపు పెడతానంటాడు. తండ్రి నచ్చజెప్పడంతో పంతం మాని ఇంజినీరింగ్‌లో చేరుతాడు. చదువు పూర్తయ్యాక 'సింగపూర్ సెలూన్' పేరుతో కార్పొరేట్ స్థాయిలో షాపు పెట్టాలనుకుంటాడు. ఈ క్రమంలో తన మామయ్య (సత్యరాజ్) దగ్గర అప్పు తీసుకుని చెన్నైలో ఓ భారీ మాల్‌లో దుకాణం తీసుకుంటాడు. అయితే, అనుకోని కారణాల వల్ల సెలూన్ తెరవలేకపోతాడు. తన లక్ష్యం నెరవేరే దారి లేకపోవడంతో ఆత్మహత్య చేసుకోవాలనుకుంటాడు. ఇంతకీ కదిర్ ఆత్మహత్య ప్రయత్నం విరమించుకున్నాడా? అకస్మాత్తుగా కనిపించకుండా పోయిన చాచా ఏమయ్యాడు? కదిర్ లక్ష్యం నెరవేరిందా, లేదా అన్నది మిగిలిన కథ!

# కంటెంట్ బాగుంటే ప్రేక్షకులు ఆదరిస్తారు: డైరెక్టర్ వేణు మురళీధర్



విరాన్ ముత్తంశెట్టి, లావణ్య జంటగా వేణు మురళీధర్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'ముఖ్య గమనిక'. రాజశేఖర్, సాయికృష్ణ నిర్మాతలు. ఈ సినిమా ఇటీవలే ప్రేక్షకుల ముందుకొచ్చింది. శనివారం సక్సెస్‌మీట్‌ను నిర్వహించారు. దర్శకుడు మాట్లాడుతూ 'ఈ సినిమా కాన్సెప్ట్ చాలా కొత్తగా ఉందంటున్నారు. కంటెంట్ బాగుంటే తప్పకుండా ప్రేక్షకులు ఆదరిస్తారని మా సినిమా నిరూపించింది. కొన్ని ఏరియాల్లో థియేటర్లను పెంచబోతున్నాం. ఈ సినిమా విషయంలో మా అంచనాలన్నీ నిజమయ్యాయి' అన్నారు. తమ సంస్థ నిర్మించిన తొలి చిత్రానికి ప్రేక్షకుల చక్కటి ఆదరణ కనబరుస్తున్నారని, ఇక నుంచి ప్రతి సంవత్సరం ఓ సినిమాను తెరకెక్కిస్తామని నిర్మాతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులందరూ పాల్గొన్నారు.

# మల్కాజిగిరి పార్లమెంటు టికెట్‌పై
# బిజెపి పార్టీలో గందరగోళం

- అధిష్టానం టికెట్టు నాకే ఇస్తుందని కార్యకర్తలకు చెప్పుకుంటున్న నాయకులు
- పోటీలో నాలుగురి పేర్లు రావడంతో కార్యకర్తల్లో గందరగోళం
- టికెట్టు ఎవరి కేటాయించిన పార్టీకి సీనియర్ నాయకులు సహకరిస్తారా.?
- బడా నాయకుల కన్ను మల్కాజిగిరి పార్లమెంటు స్థానం పై



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మల్కాజిగిరి పార్లమెంటు స్థానం పై బిజెపి సీనియర్ నాయకులు తమకే టికెట్టు పార్టీ కేటాయిస్తుందని తమరు క్షేత్రస్థాయిలో నాయకులను కార్యకర్తలను ప్రజలను కలుసుకొని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అధిష్టానం చెప్పడంతో కార్యక్రమాలు చేసుకుంటున్నారు పలువురు నాయకులు. ఆశలు పెట్టుకున్న నాయకులు తమకే పార్టీ టికెట్టు కేటాయిస్తుందని కార్యకర్తలతో నాయకులతో చెప్పుకోవడం చూస్తుంటే బిజెపి పార్టీ నాయకులు మల్కాజ్గిరి నియోజకవర్గం పై ఎన్నో ఆశలతో ఉన్నారని ఇక్కడి నుంచి పోటీలో ఎంతో మంది సీనియర్లు ఉన్నారని ముఖ్యంగా బడుగు బలహీన వర్గాలు అధిక శాతం ఉన్న మల్కాజిగిరి నియోజకవర్గం పై బీసీ నాయకులు తమకే పార్టీ టికెట్ కేటాయిస్తుందని ధీమాగా ఉన్నారు. తమకు పార్టీ టికెట్ కేటాయించిందని కొంతమంది బీసీ నాయకులు చెప్పుకొని కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారు. బిజెపి పార్టీ సీనియర్ నాయకులు మురళీధర్ రావు, ఈటెల రాజేందర్, వీరేందర్ గౌడ్, పన్నాల హరీష్ రెడ్డి, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ అధినేత కొమరయ్య, మల్కాజిగిరి పార్లమెంటు స్థానంపై ఎంతో ఆశ పెట్టుకున్నారు. మరి అధిష్టానం వీరికి కాకుండా కొత్త వారికి స్థానం కల్పిస్తుందని బిజెపి పార్టీ నాయకులు మాట్లాడుకోవడం చర్చనీయమైనది. మురళీధర్ రావు, ఈటెల రాజేందర్, వీరేందర్ గౌడ్ మధ్య మల్కాజ్గిరి పార్లమెంటు టికెట్టు తీవ్ర పోటీగా ఉందని బిజెపి అధిష్టానం మురళీధర్ రావుకు టికెట్టు ఇస్తున్నట్లు ప్రచారం చేసుకోమని అధిష్టానం ఎప్పుడూ తనకు చెప్పిందని మూడు నాలుగు సంవత్సరాల నుంచి మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గం లో అందరినీ కలుస్తూ కార్యక్రమాలు నిర్వహిస్తూ బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేశారు. ఇప్పుడు కొత్తగా కొంతమంది నాయకులు తమకే టికెట్ కావాలని అధిష్టానం పై ఒత్తిడి తేవడం చూస్తుంటే పార్టీలో మల్కాజిగిరి స్థానంపై గందరగోల పరిస్థితి నెలకొన్నది. బీఆర్ఎస్ పార్టీ నుండి బిజెపి పార్టీలో చేరిన ఈటెల రాజేందర్ బిజెపి పార్టీలో చేరాక పార్టీ ఎంతో బలపడుతుందని ఎన్నో ఆశలతో పార్టీలోని పెద్దలు తనకు పగ్గాలు అప్పగించిన బీసీ ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించిన అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి పట్టుమని పది సీట్లు కూడా గెలుచుకోకపోవడం పార్టీలోని సీనియర్ నాయకులు పార్టీకి దూరం కావడం ఈటల రాజేందర్ బిజెపి పార్టీలో చేరాక పార్టీకి చాలామంది నాయకులు దూరమయ్యారని ఇప్పుడు హుజురాబాద్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చెందాక మల్కాజ్గిరి పార్లమెంటు సీటు తనకే కావాలని ఈటెల రాజేందర్ పట్టు పడడం చూస్తుంటే పార్టీలోని సీనియర్ నాయకులు తాను ఎమ్మెల్యేగా గెలిచి ఉంటే ఇప్పుడు మల్కాజిగిరి పార్లమెంటుపార్టీ టికెట్టు అడిగేటోడా అని ప్రశ్నిస్తున్నారు. కొంతమంది ఈటెల రాజేందర్ అనుచరులు బిజెపి అధిష్టానం టికెట్ ఇవ్వకుంటే కాంగ్రెస్ పార్టీలో చేరి కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం నుంచి పార్లమెంట్ ఎన్నికల్లో నిలబడి బండి సంజయ్ ని ఓడగొట్టాలన్న ఆలోచనలో ఉన్నారని చర్చించుకోవడం చూస్తుంటే ఈటెల రాజేందర్ పార్టీని బలోపేతం చేస్తాడని నమ్ముకున్న పార్టీ పెద్దలకు బిజెపి పార్టీని ముంచే పరిస్థితిలో ఉన్నాడని చర్చించుకోవడం జరుగుతుంది. ఈటల రాజేందర్ కు మల్కాజిగిరి పార్లమెంట్ టికెట్ ఇస్తే ఎన్నో సంవత్సరాల నుంచి పార్టీ సీనియర్ నాయకులు మురళీధర్ రావు పరిస్థితి ఏమిటని కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు.

## ఈటలకు ఎంపీ టికెట్ ఇవ్వొద్ద, ప్రచారానికి వాడుకోవాలా.?

ఈటెల రాజేందర్ తాను నమ్ముకున్న హుజురాబాద్ ప్రజలే తనను ఓడగొట్టారని ఇకనైనా తాను పోటీ చేయకుండా బిజెపి పార్టీ బలోపేతాని కృషి చేయాలని రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో 17 స్థానాలకు గాను 10 స్థానాలను గెలిపించుకోవాల్సిన బాధ్యత బిజెపి సీనియర్ నాయకుల పై ఉందని ప్రధానమంత్రి మోడీ, హెూం శాఖ మంత్రి అమిత్ షా, తెలంగాణలో బిజెపి పార్టీకి బలమైన స్థానాలు తీసుకురావాల్సిన బాధ్యత బిజెపి పార్టీ సీనియర్ నాయకులపై ఉంచాలని అందరూ పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేస్తే పార్టీ ప్రచారానికి జూనియర్లు వెళ్తారా అని పార్టీ కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు. ఈటెల రాజేందర్ ను బిజెపి పార్టీ ప్రచారానికే పార్టీ బలోపేతానికై కృషి చేయాలని పార్టీ పెద్దలు తనకు బాధ్యతలు అప్పగించాలని కార్యకర్తలు చర్చించుకుంటున్నారు.మల్కాజ్గిరి పార్లమెంటు స్థానంపై బిజెపి అధిష్టానం కూడా ఎటు



తేల్చుకోలేకపోతుండడంతో ఎంతమంది పోటీలో ఉండడం ఒకరికి కాదని ఒకరికి టికెట్ ఇస్తే పార్టీని గెలిపిస్తారా లేక పార్టీ అభ్యర్థిని ఓడ కొడతారా అన్న భయం కూడా పార్టీ నాయకుల్లో మొదలైందని మల్కాజ్గిరి పార్లమెంటు స్థానంలో బలమైన బిజెపి పార్టీ అభ్యర్థికి టికెట్ ఇస్తే సునాయాసంగా మల్కాజిగిరి పార్లమెంటు స్థానం పై బిజెపి జెండా ఎగరడం ఖాయమని భారతదేశంలోని మల్కాజిగిరి పార్లమెంట్ మినీ ఇండియా గా ఉన్నదని ఇక్కడ బిజెపి పార్టీ విజయం సాధిస్తే రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అసెంబ్లీ ఎన్నికల్లో జెండా ఎగరడం ఖాయమని అధిష్టానం బలమైన నాయకుడికి టికెట్ ఇవ్వాలని కొంతమంది సీనియర్ నాయకులను ప్రచారానికి వాడుకోవాలని బిజెపి పార్టీ తెలంగాణలో బలపడుతున్న సమయంలో పార్టీలో కొంతమంది కోవర్టులు పార్టీకి చెడ్డ పేరు తేవడానికి ప్రయత్నిస్తున్నారని అలాంటి వారిని అధిష్టానం గట్టిగా హెచ్చరించాలని కార్యకర్తలు కోరుకుంటున్నారు.

# అక్రమ షెడ్‌ను వెంటనే తొలగించండి: ఏసీపీ రజిత

- అనుమతి లేని అక్రమ అంతస్తులు నిర్మించవద్దు
- జిహెచ్ఎంసి నిబంధన ప్రకారం నిర్మిస్తే ఎలాంటి చర్యలు ఉండవు
- నిబంధనలు ఉల్లంఘిస్తే కూల్చివేతలు తప్పవు



**తార్నాక (ప్రశ్న న్యూస్)** సికింద్రాబాద్ నియోజకవర్గంలోని తార్నాక బచ్పన్ స్కూల్ వద్ద అనుమతులు లేకుండా వెలుస్తున్న అక్రమ షెడ్లను సికింద్రాబాద్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ ఏసిపి రజిత ఆధ్వర్యంలో కూల్చివేశారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ అక్రమ షెడ్ లో ఏర్పాటు చేసిన సరుకులను వెంటనే తీసివేయాలని షడ్ పూర్తిగా కూల్చివేస్తామని తెలిపారు. రెండు నోటీసులు జారీ చేసిన కూడా అక్రమ షెడ్ నిర్మాణదారుడు దానికి తొలగించకపోవడంతో కూల్చివేయడం జరిగిందని 15 రోజులలో పూర్తిగా షెడ్డును తొలగిస్తామని అక్రమ నిర్మాణదారునికి తెలిపారు. 15 రోజుల తర్వాత షెడ్డును పూర్తిగా తొలగించకుంటే జిహెచ్ఎంసి సిబ్బందితో కూల్చివేస్తామని హెచ్చరించారు. ఎలాంటి అక్రమ నిర్మాణాలను సహించేది లేదని ప్రజాప్రతినిధుల వత్తిడి కూడా లేదన్నారు. కొంతమంది అక్రమ నిర్మాణదారులు స్థానిక కార్పొరేటర్ల, ఎమ్మెల్యే పేరు చెప్పుకొని నిర్మాణాలు చేస్తున్నారని అలా చేస్తే వాటిని కచ్చితంగా కూల్చివేస్తామని హెచ్చరించారు. జిహెచ్ఎంసి అనుమతులు తీసుకొని నిర్మాణాలు చేసుకోవాలని ఏసిపి సూచించారు.

# దోచుకోవడానికే రాజకీయ నాయకులు

- అక్రమ నిర్మాణాలపై కార్పొరేటర్ మౌనమెందుకు.?
- రహదారిపై అక్రమ నిర్మాణాలు
- కనిపిస్తే లేవా అధికారులకు, కార్పొరేటర్ కు
- రెండు నోటీసులు ఇచ్చారు లంచాలు తీసుకొని మౌనం వహిస్తున్నారు
- కాప్రా సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలదే జోరు ప్రభుత్వ ఆదాయానికి బేకర్





**కాప్రా (ప్రశ్న న్యూస్)** అక్రమ నిర్మాణాలకు నిలయంగా మారిన కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులపై చర్యలు తీసుకోవడంలో జిహెచ్ఎంసి కమిషనర్ పూర్తిగా విఫలం చెందారని స్థానికులు ఆరోపిస్తున్నారు. చర్లపల్లి డివిజన్ పరిధిలోని అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్న అధికారులు నోటీసులు కూడా ఇవ్వకుండా మామూళ్లతో సర్దుకుంటున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు జిహెచ్ఎంసి నియమ నిబంధనలు గాలికి వదిలేసి లంచాలే పరమ అవధిగా అక్రమ నిర్మాణాలను ఏకంగా రహదారిపైనే చేయించడం విడ్డూరంగా మారింది. ఉన్నత అధికారులు కిందిస్థాయి అధికారులపై చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలం చెందారు. అందుకోసమే అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడంలో కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ ఏసిపి పూర్తిగా విపలం చెందారు. చర్లపల్లి డివిజన్ రహదారి పైన పక్కింటి నెంబర్ 2-10-85 ఇరువైపులా అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్న అధికారులు పేరుకు 2 నోటీసులు జారీ చేసి సెటిల్మెంట్లు చేసుకున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

## పార్టీ నేతల కనుసైగల్లో అక్రమ నిర్మాణాలు..

చర్లపల్లి డివిజన్ పరిధిలోని అక్రమ నిర్మాణాలపై అధికారులు చర్యలు తీసుకోకుండా రాజకీయ నాయకులు బ్రోకర్ అవతారం ఎత్తి సెటిల్మెంట్లు చేసుకుంటున్నారు. అక్రమ నిర్మాణ దారుల వద్దకు వెళ్లి ఓ రేటు మాట్లాడుకొని అధికారులను, మీడియాను మేము చూసుకుంటామని పార్టీ ముసుగులో అక్రమ నిర్మాణాలు ప్రోత్సహించడం సిగ్గుచేటని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి నాయకులు అంటే అక్రమ నిర్మాణాలను కట్టడి చేయాలి కానీ ఇక్కడ రాజకీయం పేరుతో బ్రోకర్ల అవతారం ఎత్తి అక్రమ నిర్మాణాలను చేయించడం పరికపాటిగా మారిందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ నాయకుల పేరు చెప్పి టౌన్ ప్లానింగ్ అధికారులు అందిన కాడికి దండుకొని మౌనం వహించడం జిహెచ్ఎంసి ఆదాయానికి గండి కొట్టడం ఎంతవరకు సమంజసం ఉన్నత అధికారులకే తెలియాలి.

## అక్రమ నిర్మాణాలపై కార్పొరేటర్ మౌనం ఎందుకు.?



చర్లపల్లి డివిజన్ పరిధిలో రహదారులపై జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోకుండా కార్పొరేటర్ బొంతు శ్రీదేవి మౌనం వహించడం ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. కార్పొరేటర్ హస్తం ఉందని అందుకోసమే అక్రమ నిర్మాణాలపై అధికారులు చర్యలు తీసుకోకుండా మౌనంగా ఉంటున్నారని ఆరోపించారు. మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ ఉన్నప్పుడు సైతం అక్రమ నిర్మాణాలు ప్రోత్సహించి మేయర్ పదవికి కళంకం తెచ్చారని ప్రస్తుతం అదే బాటలో ఆయన భార్య బొంతు శ్రీదేవి అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించి ప్రజా ప్రతినిధి అనే పదానికి అర్థం లేకుండా చేస్తుందని స్థానికులు మండిపడుతున్నారు. ఇలాంటి ప్రజాప్రతినిధులను గెలిపించుకున్నందుకు ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని అవకాశం కోసమే పార్టీ సైతం మారారని కొంతమంది ప్రతిపక్ష నాయకులు మండిపడుతున్నారు. ఏది ఏమైనా రాజకీయం ముసుగులో చర్లపల్లి డివిజన్లో అక్రమ నిర్మాణాల యజమానులకు అధికారులకు బ్రోకర్లుగా మారారు కొంతమంది నాయకులు. ఇప్పటికైన జిహెచ్ఎంసి కమిషనర్ స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# నీట మునిగిన ద్వారకా నగరాన్ని సందర్శించిన ప్రధాని మోదీ

- ద్వారక వద్ద అతిపెద్ద కేబుల్ బ్రిడ్జ్ ను ప్రారంభించిన ప్రధాని మోదీ
- ఆక్సిజన్ మాస్కు పెట్టుకుని సముద్రంలోకి దిగిన వైనం
- ద్వారకాధీశ్ ఆలయంలో పూజలు





**ద్వారక (ప్రశ్న న్యూస్):** ప్రధాని నరేంద్ర మోదీ గుజరాత్ లోని ద్వారక వద్ద అతిపెద్ద ఐకానిక్ కేబుల్ బ్రిడ్జ్ 'సుదర్శన సేతు'ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ఇక్కడి ద్వారకాధీశ్ ఆలయాన్ని సందర్శించి శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు చేశారు. అంతేకాదు, నీట మునిగిన పౌరాణిక ప్రాశస్త్య నగరం ద్వారకను సందర్శించేందుకు ప్రధాని మోదీ ఆక్సిజన్ మాస్కు పెట్టుకుని సముద్ర జలాల్లోకి దిగారు. దీనిపై ఆయన ట్వీట్ చేశారు. "అగాధ జలాల్లో మునిగి ఉన్న ద్వారకా నగరిలో ప్రార్థనలు జరిపేందుకు వెళ్లడం ఒక దివ్యమైన అనుభూతిని కలిగించింది. ప్రాచీన కాలం నాటి ఆధ్యాత్మిక వైభవానికి, కాలాతీత భక్తిభావానికి నేను అనుసంధానించబడ్డానన్న భావన కలిగింది. భగవాన్ శ్రీకృష్ణుడి దీవెనలు అందరికీ లభించుగాక" అంటూ మోదీ తన ట్వీట్ లో పేర్కొన్నారు. ఈ మేరకు తన పర్యటన ఫొటోలను కూడా పంచుకున్నారు.



Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588